RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 336 వెల - రూ 5:00

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 27, ఏప్రిల్ 2023

## రైతులు చస్తుంటే రాజకీయ సభలా..

**- మండిపడ్డ రేవంత్**



**హైదరాబాద్,ఏప్రిల్26,(ప్రజా మంటలు) :** సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ట్విటర్ వేదికగా విరుచుకుపడ్డారు. అకాల వర్షాలతో కల్లాల్లో ధాన్యం తడిసి రైతులు కన్నీరు మున్నీరుగా ఏడుస్తుంటే.. అయ్య ఔరంగా బాద్‌లో.. కొడుకు ప్లీనరీల పేరుతో.. రాజకీయ సభలు పెట్టుకుని ఊరేగుతు న్నారని విమర్శించారు. వీళ్లకు మాన వత్వం ఉందా? అని రేవంత్ ప్రశ్నించారు. బాధ్యత ఉందా... ఇది ప్రభుత్వమేనా... ? అని నిలదీశారు. రైతు, యువత ఏకమై బీఆర్‌ఎస్‌ను బొందపెట్టే సమయం వస్తుందని రేవంత్ అన్నారు. మహారాష్ట్ర లోని ఔరంగాబాద్‌లో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పెద్ద ఎత్తున సభ నిర్వహించనున్న విషయం తెలిసిందే. దీనిని విమర్శిస్తూ రేవంత్ ట్వీట్ చేశారు.

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



# 30న సచివాలయం ప్రారంభోత్సవం...

**కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**బిఆర్కె భవన్ నుంచి ఫైళ్లు, కంప్యూటర్ల తరలింపు**

**స్వయంగా పర్యవేక్షించిన సిఎస్ శాంతికుమారి**

**తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిర్మాణం: మంత్రి వేముల**

**హైదరాబాద్,ఏప్రిల్26,(ప్రజా మంటలు):** తెలంగాణ కొత్త సచివాలయం ఈ నెల 30న ప్రారంభం కానుండడంతో సచివాలయానికి శాఖల తరలింపు ప్రారంభం అయ్యింది. బుధవారం బిఆర్కె భవన్ నుంచి ఆయా శాఖల ఫైళ్లు, కంప్యూటర్ల తరలింపు మొదలయ్యింది. అంతకుముందు సిఎస్ శాంతి కుమారి సచివాయానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ఆయా శాఖలకు కేటాయించిన కార్యాలయాలను పరిశీలిం చారు. సచివాలయం ఈ నెల 30న సీఎం కేసీఆర్ చేతులమీదుగా ప్రారంభం కానున్నది. ఆ రోజు నుంచే కొత్త సచివాలయంలో పాలన సాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అన్ని శాఖలు తమకు కేటాయించిన గదులకు సామగ్రిని బుధవారం నుంచి శుక్రవారం వరకు తరలించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. షిప్టింగ్ చేయాల్సిన సమయాన్ని కూడా అధికారులు నిర్ధారించారు. ఒక్కో అంతస్తులో మూడు శాఖల కార్యాలయాలు ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఫైళ్లు, కంప్యూటర్లు, జిరాక్స్ మిషన్లు తదితర వాటిని

మిగతా... 2లో



## సైబర్ సెక్యూరిటీతో నేరాలకు అడ్డుకట్ట

- దేశంలో తెలంగాణ పోలీస్ ముందంజ
- డీజీపీ అంజనీ కుమార్ వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్26,(ప్రజామంటలు):** సైబర్ నేరాలను అరికట్టడం, సైబర్ సేఫ్టికీ చర్యలు తీసు కోవడంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే ముందంజలో ఉందని తెలంగాణ డీజీపీ అంజనీ కుమార్ స్పష్టం చేశారు. అయితే, ప్రపంచ వ్యాప్తం గా జరుగుతున్నా మాదిరిగానే సైబర్ నేరాలు రాష్ట్రంలో పెరిగాయని అన్నారు.గ్లోబల్ కౌంటర్ టెర్రరిజం కౌన్సిల్, డిజిటల్ ఇండియా సంయుక్తంగా సైబర్ సెక్యూరిటీ -2023 అనే అంశంపై న్యూఢిల్లీ నుంచి ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన సదస్సులో డీజీపీ పాల్గొన్నారు. నేషనల్ అర్కిటెక్చర్ ఫర్ సైబర్ స్పేస్ మేనేజ్‌మెంట్ బై స్టేట్ గవర్నమెంట్ అనే అంశంపై ఆయన మాట్లాడారు.

సైబర్ నేరాలను దర్యాప్తు చేసి, వాటిని అరికట్టేందుకు సైబర్ సేఫ్టీ బ్యూరో ను ఏర్పాటు చేసిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ అని వెల్లడించారు. మైక్రోసాఫ్ట్‌తో సహా ప్రపంచంలోని దాదాపు 600 ప్రముఖ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యాయని ఇందులో 10 లక్షల మంది ఐటీ ఆధారిత ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ ఇక్కడ ఉన్నారని చెప్పారు. హైదరాబాద్ తోపాటు పరిసర ప్రాంతాల్లో సైబర్ లిటరేట్స్ గణనీయంగా ఉన్నారని వివరించారు. సైబర్ సెక్యూరిటీలో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరోను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని వెల్లడించారు. బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్, కంట్రోల్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ బ్యూరోలో 500 మంది అధికారులు, సిబ్బందిని నియమించామని వివరించారు. సైబర్ నేరాలను నియంత్రించేందుకై ఇప్పటికే ఏర్పాటు చేసిన తెలంగాణా సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ కీలక పాత్ర వహిస్తోందని

మిగతా... 2లో

# రైతులను... ఆదుకుంటాం

- పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం
- ఎకరాకు పదివేలు ఇచ్చి ఆదుకుంటాం
- కేంద్రం కూడా మరో పదివేలు ఇచ్చి ఆదుకోవాలి
- దెబ్బతిన్న పంటలను పరిశీలించిన హరీష్ రావు



**సిద్దిపేట,ఏప్రిల్26,(ప్రజా మంటలు) :** రైతులకు ఎకరాకు తెలంగాణ ప్రభుత్వం పదివేలు సాయం ప్రకటించిందని, మీకు ఆదుకోవాలని ఉంటే మరో పదివేలు ఇవ్వాలని మంత్రి హరీష్ రావు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బిజెపి నేతలు ఈ మేరకు కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. రైతులను ఆదు కునేందుకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకి రూ.10వేల చొప్పున నష్టపరిహారం అందిస్తామని, రైతులు ధైర్యంగా ఉండాలని రైతులకు భరోసా కల్పించినట్లు చెప్పారు. పంట నష్టపోయిన ఎకరాకు తెలంగాణ ప్రభుత్వం రూ.10వేలు ఇస్తుందన్నారు. రైతులను ఆదుకోవాలనే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి ఉంటే మరో రూ.10వేలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. అకాల వర్షాలకు రైతులు పంట నష్టపోవడం దురదృష్ట కరమని ఆర్థికమంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్ధి పేట, దుబ్బాక నియోజకవర్గాల

మిగతా... 2లో



**జిల్లాల్లో బ్లాక్ ప్లాంటేషన్ కోసం**

## మైక్రో ప్లాన్

**అధికారులకు సూచించిన సిఎస్ శాంతికుమారి**

**హైదరాబాద్,ఏప్రిల్26,(ప్రజా మంటలు) :** జిల్లాల్లో బ్లాక్ ప్లాంటేషన్ కోసం మైక్రో ప్లాన్‌ను సిద్ధం చేయాలని ఎనిమిది జిల్లా అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. కెనాల్ బండ్ ప్లాంటేషన్‌కు భారీ అవకాశాలున్నప్పటికీ బ్లాక్ ప్లాంటేషన్‌లో పచ్చదనాన్ని పెంపొందించడమే కాకుండా పంచాయతీలకు ఆదాయం సమకూరేలా వాణిజ్యపరంగా లాభదాయకమైన, ఫల సాయం అందించే ప్రణాళికలు చేపట్టాలని ఆమె తెలియ జేశారు. వెదురు వంటి జాతులను మొక్కల పెంప కానికి ప్రోత్సహించాలని ఆమె సూచించారు. తాత్కాలిక సచివాలయం బీఆర్‌కే భవన్‌లో నీటి పారుదల భూముల్లో ప్లాంటేషన్‌పై వర్క్ షాప్ జరిగింది. జోగులాంబ గద్వాల్, నిజామాబాద్, మహబూబ్ నగర్, మెదక్, నాగర్‌కర్నూల్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, సూర్యాపేట జిల్లాల

మిగతా... 2లో



**అకాల వర్షాలతో నష్టపోయిన**

## రైతులకు అండ

**కెసిఆర్ ప్రభుత్వం ఆదుకుంటుందన్న కెటిఆర్**

**సిరిసిల్ల జిల్లా నష్టంపై అధికారులతో ఆరా**

**హైదరాబాద్,ఏప్రిల్26,(ప్రజా మంటలు) :** రాష్ట్రంలో కురు స్తున్న అకాల వర్షాలు నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే. తారకరామారావు తెలిపారు. రాష్ట్రంలోని రైతులు ఆందోళన చెందవద్దని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని కేటీఆర్ తెలిపారు. దురదృష్ట వశాత్తు రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల వలన రైతులకు ఎదురవుతున్న ఇబ్బందుల పట్ల ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కష్టకాలంలో రాష్ట్రంలోని

మిగతా... 2లో

## ప్రకాశ్ సింగ్ బాదల్‌కు ప్రధాని మోడీ నివాళి



**ఆయనతో అనుబంధం ప్రత్యేకమని వెల్లడి**

**న్యూఢిల్లీ,ఏప్రిల్26,(ప్రజా మంటలు) :** పంజాబ్ మాజీ ముఖ్య మంత్రి, శిరోమణి అకాలీ దళ్ అగ్రనేత ప్రకాశ్‌సింగ్ బాదల్ (95) భౌతికదేహానికి ప్రధాని మోడీ నివాళులు అర్పిం చారు. ఢిల్లీ నుంచి చండీగఢ్‌లోని శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి) పార్టీ కార్యాలయానికి చేరుకున్న ప్రధాని ఆయ నకు నివాళులర్పించారు. ప్రకాష్ సింగ్ బాదల్ మృతి చెందడం తనకు వ్యక్తిగతంగా తీరని లోటని ప్రధాని అన్నారు. తాను ఆయనతో చాలా


మిగతా... 2లో

## మరోమారు మావోల పంజా

**మినీ బస్సుపై బాంబుదాడిలో 11 మంది జవాన్ల మృతి**



**రాయ్‌పూర్, ఏప్రిల్ 26,(ప్రజా మంటలు):** ఛత్తీస్‌గడ్‌లో మావోయిస్టులు మరో సారి పంజా విసిరారు. అదును చూసి భద్రతాబలగాలపై దాడులకు దిగిన మావోయిస్టులు మరో ఘాతుకానికి పాల్పడ్డారు. దంతే వాడలోని అరన్‌పూర్ ప్రాంతంలో జవాన్లు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఐఈడీ మందు పాతర పెట్టి పేల్చేశారు. ఈ ఘటనలో 11 మంది జవాన్లు అక్కడికక్కడే మృతి చెందారు. మరణించిన జవాన్లను డిఫెన్స్ రీసెర్చ్ కు టీంకు చెందిన వారిగా గుర్తించారు ఆర్మీ అధికారులు.




**ఢిల్లీ మేయర్‌గా**

## షెల్లీ ఒబెరాయ్

**డిప్యూటీ మేయర్‌గా ఆలీ మహమ్మద్ ఇక్బాల్**

**పోటీనుంచి తప్పకున్న బిజెపి అభ్యర్థులు**

**ఆప్ అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నిక**

**అభినందనలు తెలిపిన సిఎం కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ,ఏప్రిల్26,(ప్రజా మంటలు) :** ఢిల్లీ మేయర్ ఎన్నిక ఏకగ్రీవం అయింది. బీజేపీ అభ్యర్థి శిఖా రాయ్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన షెల్లీ ఒబెరాయ్

మిగతా... 2లో



## అకాల వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

**ముందస్తు చర్యలకు అధికారులకు హెచ్చరిక**

**ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రక్షణ చర్యలకు ఆదేశం**

**హైదరాబాద్/నిజామాబాద్,ఏప్రిల్26,(ప్రజా మంటలు) :** తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. అకాల వర్షాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడవకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించింది. బుధవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, వడగండ్ల వర్షాలు పడే అవకాశం ఉన్నదని తెలిపింది.

మిగతా... 2లో



## కేసీఆర్‌కి ఇవే.. చివరి ఎన్నికలు



- పేపర్ లీకేజీని సిట్‌తో సరిపెట్టాలనుకున్నారు
- సిబిఐ విచారణ చేస్తే నిజాలు వెల్లడవుతాయి
- టిసేవ్ ఆందోళనలో వైఎస్ షర్మిల డిమాండ్
- కెసిఆర్‌కు రోజులు దగ్గరపడ్డాయి: గద్దర్

**హైదారబాద్,ఏప్రిల్26,(ప్రజా మంటలు) :** టీసేవ్ నిరుద్యోగ నిరాహార దీక్ష ఆపాలని ప్రయత్నంలో భాగంగానే తనను అరెస్ట్ చేశారని వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల అన్నారు. ఒక్క మహిళను అడ్డుకోవడానికి మొత్తం పోలీస్ ఫోర్స్ దిగారని మండిపడ్డారు. ఇందిరాపార్క్ వద్ద టీ సేవ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిరాహార దీక్షలో షర్మిల

మిగతా... 2లో

## రైతులను...
# ఆదుకుంటాం

మొదటిపేజీ తరువాయి..

పరిధిలో మంగళవారం రాత్రి కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంత్రి పరిశీలించారు. పంటలను పరిశీలించి, ఆదుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. అనంతరం దుబ్బాకలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అకస్మికంగా కురిసిన వడగండ్ల వానతో నోటి కాడికి వచ్చిన ముద్ద నేల పాలైనట్లు చేతికొచ్చిన పంటలను రైతులు కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఆరుగాలం కష్టపడి రాత్రనక పగలనక రైతులు పడ్డ కష్టానికి ప్రతిఫలం



లేకుండాపోయిందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా వడగండ్ల వానతో జిల్లాలో పంటలకు తీవ్రనష్టం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా రైతుబిడ్డ, రైతు కష్టాలు తెలిసిన నేతగా పంట నష్టాన్ని పరిశీలించి రైతులను ఆదుకునేందుకు నన్ను ప్రతినిధిగా పంపారన్నారు. జిల్లాలో సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల్లోని 25గ్రామాల్లో తిరిగి పంట నష్టాన్ని పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడన్నారు. జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం గర్వపడేలా పథకాలను సీఎం కేసీఆర్ తీసుకువచ్చారని, యాసంగి కాలంలో తెలంగాణలో సాగయ్యే బాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వం తీసుకోకున్నా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రూ.30వేల కోట్లు ఇవ్వకుండా ఆపిన రైతుల మోటార్లకు కరెంటు మీటర్లు పెట్టలేదన్నారు. రైతుబంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలో యాసంగిలో 57 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని తెలిపారు. ఇవన్నీ రైతులపై సీఎం కేసీఆర్ కు ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. నగదు బదిలీ పథకానికి ప్రత్యక్ష నిదర్శనం తెలంగాణ పథకాలని, అవినీతికి ఆస్కారం లేకుండా రాష్ట్రంలో నగదు బదిలీ పథకాలు కొనసాగుతున్నాయన్నారు. అన్నదాతల ఆదాయం పెంచే ప్రయత్నం కేసీఆర్ చేస్తున్నారని, దేశంలో అతి ఎక్కువ ఉత్తమ గ్రామ పంచాయతీల అవార్డులు తెలంగాణకు రావడం ఇక్కడి పరిపాలనకు నిదర్శనమన్నారు. సీఎం కేసీఆర్ రైతుబంధు, మిషన్ కాకతీయ, పెండింగ్ ప్రాజెక్టు పూర్తి చేయడం కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా వ్యవసాయానికి గట్టి పునాదులు వేశారని, ? ఏ గ్రామంలో తిరిగిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం పట్ల రైతుల్లో ప్రేమ అభిమానం కనబడుతున్నదన్నారు. మంత్రి వెంట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ, రెవెన్యూ, ఉద్యానవన శాఖ అధికారులు ఉన్నారు.

# మరోమారు మావోల పంజా

మొదటిపేజీ తరువాయి..

మృతుల్లో 10 మంది డీఆర్జీ జవాన్లు, 1 డ్రైవర్ ఉన్నట్లు అధికారికంగా వెల్లిడిం చారు. అరన్‌పూర్‌లో మవోయిస్టుల ఉనికి ఉందన్న పక్కా సమాచారంతో డీఆర్జీ బృదం.. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టింది. జవాన్లు పహారా ముంగించుకుని తిరిగి తమ కార్యాలయానికి వెళ్తున్న సమయంలో మావోయిస్టులు మందుపాతరతో మినీ బస్సును పేల్చేశారు.

# ఢిల్లీ మేయర్‌గా షెల్లీ ఒబెరాయ్

మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీ మేయర్‌గా తిరిగి ఎన్నికయ్యారు. మేయర్ ఎన్నికకు తగినంత బలం లేకపోవడంతో బీజేపీ వెనక్కి తగ్గింది. ఇక డిప్యూటీ మేయర్ ఎన్నిక కూడా ఏకగ్రీవం అయ్యింది. ఆప్ అభ్యర్థి ఆలీ మహమ్మద్ ఇక్బాల్ డిప్యూటీ మేయర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంసీడీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఎన్నికలో వీరు ఏకగ్రీవం అయ్యారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శిఖా రాయ్ బుధవారంనాడు తన నామినేషన్ ఉపసంహరించుకోవడంతో ఢిల్లీ మేయర్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో షెల్లీ ఒబెరాయ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. డిప్యూటీ మేయర్ ఎన్నిక నుంచి కూడా బీజేపీ తప్పుకుంది. ఢిల్లీ మేయర్, డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన షెల్లీ ఒబెరాయ్, మహమ్మద్ ఇక్బాల్‌లను సీఎం అరవింద్ కేజ్రీవాల్ అభినందించారు. ప్రజలకు ఆప్‌పై ఎన్నో అంచనాలు ఉన్నాయని, వారి అంచనాలను నెరవేర్చేందుకు కష్టపడి పనిచేద్దామంటూ కేజీవ్రాల్ ట్వీట్ చేశారు. ఢిల్లీ మేయర్ ఎన్నిక రొటేషనల్ పద్ధతిలో ఐదు సింగిల్ ఇయర్స్ టర్మ్‌తో ఉంటుంది. తొలి సంవత్సరం మహిళలకు రిజర్వ్ చేయగా, రెండో సంవత్సరం ఓపెన్ కేటగిరిగా, మూడు సంవత్సరం రిజర్వ్‌డ్ కేటగిరిగా, తక్కిన రెండేళ్లు ఓపెన్ కేటగిరిగా ఉంది. ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత సిటీకి కొత్త మేయర్ వస్తారు. డిసెంబర్ 4న ఎంసీడీ ఎన్నికలు జరగగా, ఆప్ అత్యధిక సీట్లు దక్కించుకుంది. మొత్తం 250 వార్డులు ఉన్న ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 134 చోట్ల ఆ పార్టీ అభ్యర్థులు జెండా ఎగురవేశారు. దాదాపుగా 15 ఏళ్లుగా ఢిల్లీ మున్సిపాలిటీని సొంతం చేసుకున్న బీజేపీ ఈ ఎన్నికల్లో ఓడిపోయింది. మేయర్ ఎన్నికలో షెల్లీ ఒబెరాయ్, శిఖారాయ్ మధ్య ముఖాముఖీ పోటీ ఉంటుందని అందరూ అంచనా వేసినప్పటికీ బీజేపీ నామినేషన్ ఉపసంహరించు కోవడంతో మేయర్ ఎన్నిక ఏకగ్రీవం అయింది.ఒబెరాయ్ ఫిబ్రవరి 22న ఢిల్లీ మేయర్‌గా నాలుగో ప్రయత్నంలో ఎన్నికయ్యారు. దీనికి ముందు మూడు సమావేశాల్లో ఆప్, బీజేపీ మధ్య గందరగోళం తలెత్తింది. నామినేటెడ్ సభ్యులకు ఓటింగ్ హక్కుల వ్యవహారంపై గొడవ జరగడంతో మూడుసార్లు వాయిదా పడి నాలుగోసారి ఎన్నిక జరిగింది. బీజేపీకి చెందిన రేఖా ఖప్తాను షెల్లీ ఒబెరాయ్ 34 ఓట్ల తేడాతో ఓడించారు. మొత్తం పోలైన 266 ఓట్లలో రేఖా గుప్తా 116 ఓట్లు సాధించారు. గత ఏడాది డిసెంబర్ 4న ఎంసీడీ ఎన్నికలు జరగగా, ఆప్ విజయకేతనం ఎగురవేసింది.

## ప్రకాశ్ సింగ్ బాదల్‌కు
# ప్రధాని మోడీ నివాళి

మొదటిపేజీ తరువాయి..

దశాబ్దాలుగా సన్నిహితంగా ఉన్నానని ఆయన నుంచి చాలా నేర్చుకున్నానని మోడీ అన్నారు. ఐదుసార్లు పంజాబ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన బాదల్ (95) స్వల్ప అస్వస్థతతో మంగళవారం మొహాలీలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కన్నుమూశారు. ఆయన అంత్యక్రియలు 27 గురువారం ముక్తసర్ జిల్లాలోని అతని స్వస్థలమైన బాదల్‌లో జరుగనున్నాయని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రకాశ్ సింగ్ బాదల్ 1927, డిసెంబరు 8న పంజాబ్‌లోని అబుల్ ఖురానా గ్రామంలో జన్మించారు. బాదల్ కు కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడు అకాలీదళ్ అధినేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్, కుమార్తె ప్రణీత్ కౌర్. 30 ఏళ్ల వయసులో 1957లోనే తొలిసారి ప్రకాశ్‌సింగ్ బాదల్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. 43 ఏళ్ల వయసుకే ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించిన పిన్న వయస్కుడిగా ఆయన రికార్డు సృష్టించారు.

పంజాబ్ ముఖ్యమంత్రిగా చిన్న వయస్సులో బాధ్యతలు చేపట్టిన వ్యక్తిగానూ రికార్డు సృష్టించారు. చివరిసారిగా బాదల్ 2022 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి గుర్మీత్ సింగ్ ఖుదియాన్ చేతిలో ఓడిపోయారు. ఆయన రాజకీయ జీవితంలో ఇదే తొలి ఓటమి, ఈవే చివరి ఎన్నికలు కావడం గమనార్హం.

# కేసీఆర్‌కి ఇవే.. చివరి ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

పాల్గొని ప్రసంగించారు. టీసేవ్ దీక్షకు అనుమతి ఇవ్వకపోవడంతో కోర్టుకు వెళ్లి అనుమతి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయినా దీక్షను ఆపాలని ప్రయత్నాలు చేశారని.. అందుకే తనను అరెస్ట్ చేశారన్నారు. సిట్ ఆఫీస్‌కు వెళ్తుంటే రసాభాస చేశారన్నారు. పథకం ప్రకారమే అడ్డుకు న్నారని ఆరోపించారు. నేను పోరాటం చేస్తున్నది నిరుద్యోగుల కోసం. తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాల కోసం పోరాటం చేస్తున్నానని తెలిపారు. ప్రతిపక్షాలు నోరు మూసుకొని కూర్చుంటే ప్రజల పక్షాన నిలబడాలని పోరాటం చేస్తున్నట్లు



చెప్పారు. ఉాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉందని ఎత్తి చూపింది తానే అని అన్నారు. ఈ ప్రభుత్వానికి మహిళలు అంటే లెక్కే లేదని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి భార్య విజయమ్మకు గౌరవం ఇవ్వకుండా అడ్డుకుంటారా అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ హయాంలో పోలీస్ శాఖ ఒక వెలుగు వెలిగిందని.. ఇప్పుడు పోలీసులను కేసీఆర్ పని మనుషులుగా వాడుకుంటున్నారని విమర్శించారు. పోలీస్ శాఖ అంటే గౌరవం ఉందని.. వారిని అవమానపరచడం తన ఉద్దేశ్యం కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబం మొత్తం స్కాంలతో కూరుకుపోయిందని విమర్శించారు. కేసీఆర్ వాటర్ స్కాం, బిడ్డ లిక్కర్ స్కాం, కొడుకు టీఎస్‌పీఎస్సీ పేపర్ స్కాంకు పాల్పడ్డారని ఆరోపించారు. సిట్‌కు కేవలం రిప్రజెంటేషన్ కోసమే వెళ్ళాలి అనుకున్నామని వివరించారు. ఈ కేసులో కేవలం 19 మందిని మాత్రమే దోషులుగా చిత్రీకరణ చేశారని.. పెద్ద తలకాయలను వదిలేశారని అన్నారు. పాత్రధారులను మాత్రమే పట్టుకున్నారని... సూత్రధారులను వదిలేశారని మండిపడ్డారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్‌లో ఐటీ లోపాలు ఉన్నాయన్నారు. పేపర్ హ్యాక్ అయ్యిందని స్వయంగా చైర్మన్ చెప్పారన్నారు. ఇదేనా ఐటీ శాఖ భద్రత అని ప్రశ్నించారు. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ టీఎస్‌పీఎస్సీకి పారదర్శకత ఉందంటారని.. పేపర్ లీక్ అయ్యేసరికి తనకేం సంబంధం లేదని అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటీ శాఖ చట్టం ప్రకారం ప్రభుత్వ పరిధిలో వాడే ప్రతీ కంప్యూటర్‌కు ఆడిట్ జరగాలన్నారు. సూటు బూటు వేసుకొని విదేశాలు తిరిగితే ఐటీ శాఖ మంత్రి అనరన్నారు. అమెరికాలో ఐటీ ఉద్యోగం చేసిన కేటీఆర్‌కు ఫైర్ వాల్స్ అంటే తెలియదా అని ప్రశ్నించారు. ఐపీ అడ్రెస్ తెలిస్తే టెర్రరిస్టులు కూడా ప్రభుత్వ సిస్టంలను హ్యాక్ చేయొచ్చు అన్నమాట అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పరిధిలో వాడుతున్న కంప్యూటర్లకు ఎన్నింటికి భద్రత సర్టిఫికెట్లు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ విషయంలో ఐటీ శాఖ లోపాలు ఉన్నాయని.. అందుకే సిట్ దర్యాప్తుతో మమ అనిపిస్తున్నారని ఆరోపించారు. సీబీఐ విచారణ చేస్తే ఐటీ లోపాలు బయట పడతాయని భయంపట్టుకుందన్నారు. తీగ లాగితే ఐటీశాఖ డొంక కదిలే ప్రమాదం ఉందని.. కేటీఆర్‌ను కాపాడేందుకే సిట్ వేసుకున్నారని దుయ్యబట్టారు. మీకు దమ్ముంటే సీబీఐ విచారణ చేయించండని అన్నారు.

వైఎస్ షర్మిల తెలుగు తల్లి, తెలంగాణ బిడ్డ అని కవి గద్దర్ పేర్కొన్నారు. టీ సేవ్ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు దగ్గర ఏర్పాటు చేసిన నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలనే ప్రభుత్వంపై షర్మిల పోరాడుతోందని అన్నారు. అప్పులు చేసి కోచింగ్‌లు తీసుకుంటున్న విద్యార్థులు ప్రభుత్వ తీరు వల్ల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షర్మిల ఆత్మరక్షణ కోసం పోలీసులతో అలా ప్రవర్తించారని తెలిపారు. తాను ఏ పార్టీలో లేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతరం పోరాటం చేయాలి. ఎన్నికల యుద్ధానికి ఇంకా కొన్ని నెలల సమయమే ఉంది. డబ్బుతోనే సీఎం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాడానికి నిర్ణయించుకున్నారు. ఉద్యమమప్పుడు కేసీఆర్ దగ్గర డబ్బులు లేవు. ఇప్పుడు ఉన్నాయి. మన దగ్గర ఉద్యమాలు ఉన్నాయి. యువత రాజకీయ శక్తిగా మారితేనే మార్పు సాధ్యమవుతుందని గద్దర్ అన్నారు. షర్మిల అలా మారినందుకే ఆమె పోరాటాలను అణిచివేయాలని చూస్తున్నారు. తెలంగాణ వచ్చాక కన్నీళ్లు తప్ప కష్టాలు తీరలేవు. కేసీఆర్‌కి ఇవే చివరి ఎన్నికలని గద్దర్ వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా సచివాలయం, అసెంబ్లీని విద్యార్థులు చుట్టు ముట్టాలని గద్దర్ పిలుపునిచ్చారు. నిరాహార దీక్షలో షర్మిల, పలు రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. 'సర్కార్ కళ్ళు తెరిపించేందుకే నిరుద్యోగుల కోసం కొట్లాట' అనే నినాదంతో ఈ దీక్ష చేపట్టారు. కేసీఆర్ పతనమయ్యే దశ వచ్చిందని గద్దర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# అకాల వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

ఆయా జిల్లాలకు ఆరెంజ్, మిగిలిన జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీచేసింది. రైతులు వరి కోతలను నిలిపేయాలని, కోసిన పంటల రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అత్యధికంగా సిద్దిపేట జిల్లా ధూళిమిట్టలో 8.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలో 7.9 సెంటీమీటర్లు, హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 7.7, యాదాద్రి భువనగిరి జిల్లా నందనం, మేడ్చల్ జిల్లా కీసరలో 7.5 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.పశ్చిమ విదర్భ నుంచి మరఠ్వాడ మీదుగా దక్షిణ కర్ణాటక వరకు విస్తరించిన ఆవర్తన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో మరో 4 రోజులు ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్ జిల్లాలో అకాల వర్షం అన్నదాతలను ఆగమాగం చేసింది. పంట చేతికొచ్చే దశలో వడగండ్లు కురిసి నష్టాన్ని మిగిల్చింది. మొక్కజొన్న, వరి, మామిడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నా యి. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోంది. దీంతో వరి, మామిడి పంటలకు తవ్ర నష్టం కల్గింది. గాలి దుమారానికి మామిడి పంట నేలరాలడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మరికొన్ని చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి వరద నీరు చేరడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి బస్తాలు తడవడంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మంగళవారం కురిసిన అకాల వర్షం అన్నదాతను ఆగం జేసింది. పలుచోట్ల వడగండ్లు కురవడంతో చేతికొచ్చిన పంట నేలరాలింది. ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. పలుచోట్ల ఇండ్ల పైకప్పులు ఎగిరిపోయాయి.

భారీ చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. ఇందల్వాయి మండలంలో ఆరబెట్టిన ధాన్యం వర్షపు నీటికి కొట్టుకు పోయింది. ధర్పల్లి మండలంలో వడ్ల కుప్పలపై టార్పాలిన్లు కప్పినా ఈదురు గాలులకు ఎగిరిపోయి ధాన్యం తడిసిపోయింది. బాన్సువాడ, గాంధారి, మోర్తాడ్, రాజంపేట, ఎల్లారెడ్డి, చందూర్ మండలాల్లో వడగండ్ల కారణంగా పంటలు దెబ్బతిన్నాయి. ఆరబోసిన ధాన్యం కుప్పలు, పొలాల్లో ఆరబెట్టిన మక్కజొన్న కుప్పలు తడిసిపోయాయి. కోత దశలో ఉన్న వరి, మక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. లింగంపేటలోని కొనుగోలు కేంద్రంలో సుమారు 70 మంది రైతులకు చెందిన ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయింది. మండల కేంద్రంలోని విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో చెట్ల కొమ్మలు విరిగి పడి, స్తంభాలు వంగిపోవడంతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. కాగా కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలం ధర్మారెడ్డి గ్రామంలో ఈదురు గాలుల ధాటికి రేకులు ఎగిరి మహిళపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది.జగిత్యాల జిల్లా మేడిపల్లి బీమారం మండలం గోవిందారంలో పిడుగుపాటుకు పదుల సంఖ్యలో మేకలు మృత్యువాతపడ్డాయి. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం రాజురా గ్రామంలో పిడుగు పడటంతో మేకల కాపరి మృతి చెందాడు. సిద్దిపేట జిల్లాలో వడగండ్లు రైతులకు కడగండ్లు మిగిల్చాయి. మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు దుబ్బాక పట్టణంతోపాటు చీకోడు, కమ్మర్‌పల్లి, పోతారం, హబ్షీపూర్, తిమ్మాపూర్, సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి, తడ్కపల్లి, బూర్గుపల్లి, పొన్నాల, బక్రిచెప్యాల తదితర గ్రామాల్లో వడగండ్ల వాన కురిసింది. వడగండ్లకు వరి, మామిడి, కూరగాయ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించాలని వ్యవసాయ, రెవెన్యూ అధికారులను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. వికారాబాద్, జనగామ, నల్లగొండ, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోనూ వర్షం పడింది. హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి వర్షం దంచికొట్టింది. నగరంలోని పలు ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

ఉరుములు, మెరుపులతోపాటు ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రేటర్ పరిధిలోని శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, అమీన్‌పూర్, అల్వాల్, నేరేడ్‌మెట్, గచ్చిబౌలి, కొండాపూర్, రాయదుర్గం, చందానగర్, మియాపూర్, బాలానగర్, సూరారం, శేరిలింగంపల్లి, మల్కాజిగిరి, అమీర్‌పేట, పంజాగుట్ట, కూకట్‌పల్లి, బాచుపల్లి, ఈసీఐఎల్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. హుస్సేన్ సాగర్‌లో భాగమతి లాంచి మంగళవారం రాత్రి ప్రయాణికులతో బయలుదేరింది. కొద్ది సేపటికే భారీ వర్షం, ఈదురుగాలుల ధాటికి లాంచీ ఒక్కసారిగా అదుపుతప్పింది. సమాచారం అందుకున్న సిబ్బంది స్పీడ్‌బోట్లతో వెళ్లి తాళ్ల సాయంతో దాన్ని ఒడ్డుకు చేర్చారు. ఆ సమయంలో అందులో 40 మంది ఉన్నారు.

## సైబర్ సెక్యూరిటీతో
# నేరాలకు అడ్డుకట్ట

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌లను ఏర్పాటు చేశామని, టోల్ ఫ్రీ నెంబర్ 1930, 100 ల ద్వారా సైబర్ నేరాల ఫిర్యాదులను నమోదు చేస్తున్నామని తెలిపారు. సైబర్ ఆధారిత ఆర్థిక నేరాలకు సంబంధించి రూ. 65 కోట్లను నిలిపివేశామని అన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు అవగాహన, చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని 800 పోలీస్ స్టేషన్లలో సైబర్ క్రైమ్ లు ఎదుర్కొనేందుకు పోలీస్ ఆఫీసర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ వారియర్లుగా తయారు చేశామని డీజీపీ వెల్లడించారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన
# రైతులకు అండ

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులంతా రైతులకు భరోసా ఇవ్వాల న్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రతినిధులంతా క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక అధికారులతో సమన్వయం చేసు కుంటూ పరిస్థితులను పర్యవేక్షించాలని కోరారు. ఇటీవల కురిసిన ఆకాల వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. రైతుల విషయంలో అత్యంత సానుకూలంగా ఉండే ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని చెప్పారు. రైతులు ధైర్యం కోల్పోవద్దని, వారికి అండగా సీఎం కేసీఆర్ ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. రానున్న ఒకటి, రెండు రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని అధికార యంత్రంగానికి మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం సాయంత్రం నుంచి కురుస్తున్న అకాల వర్షాలపై మంత్రి కేటీఆర్ సిరిసిల్ల జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు జిల్లా ఎస్పీ, వ్యవసాయ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. జిల్లాలోని పరిస్థి తులపై వివరాలు తీసుకున్నారు. అనుకోకుండా కురిసిన ఈ అకాల వర్షాల వలన నష్టపోయిన జిల్లా రైతులను ప్రభుత్వం ఆదుకుం టుందని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులు అందోళన చెందవద్దని కోరారు. జిల్లా అధికారులతోపాటు జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు ప్రతి ఒక్కరు తమ పరిధిలోని ప్రాంతాల్లో పర్యటించి రైతులకు అండగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి రైతులకు భరోసా ఇవ్వాలని సూచించారు.

## జిల్లాల్లో బ్లాక్ ప్లాంటేషన్ కోసం
# మైక్రో ప్లాన్

మొదటిపేజీ తరువాయి..

అదనపు కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులు, ఇరిగేషన్ అధికారులు ఈ వర్క్ షాప్‌నకు హాజరయ్యారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం క్షీణించిన అడవులను పునరుద్ధరించడమే కాకుండా, స్మగ్లింగ్, ఆక్రమణలు, అగ్నిప్రమాదం నుండి అడవులను రక్షించడంలో కూడా సహాయపడిందని తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనం కూడా 7.7 శాతం పెరిగింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కూడా పచ్చదనంలో గుర్తించదగిన మార్పు కనిపిస్తోందని సీఎస్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు గతేడాది నుంచి సాగునీటి భూముల్లో తోటల పెంపకం చేపట్టారు. తోటల పెంపకాన్ని చేపట్టడానికి సాధ్యాసాధ్యాలను అంచనా వేయడానికి జిల్లా స్థాయి బృందాలు సంయుక్త క్షేత్ర సందర్శనలు నిర్వహించి కొన్ని స్థలాలను పరిశీలించారు. ఎనిమిది జిల్లాల బృందాలు బ్లాక్ మరియు లీనియర్ ఎలాంటేషన్లను చేపట్టేందుకు డ్రాఫ్ట్ మోడల్ యాక్షన్ ప్లాన్‌ను సూచించాయి. దీనిని వర్క్ షాప్‌లో ప్రదర్శించారు. నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పీసీసీఎఫ్ ఆర్‌ఎం డోబ్రియాల్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు వర్క్ షాప్‌లో పాల్గొన్నారు.

## ఎడ్‌సెట్ దరఖాస్తు గడువు పొడింపు

హైదరాబాద్,ఏప్రిల్26(వెలుతురు): ఎడ్‌సెట్ దరఖాస్తు తేదీ గడువు మరో సారి పెరిగింది. బీఎడ్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్ పరీక్ష దరఖాస్తు గడువును మే 1 వరకు పొడగిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఎలాంటి లేట్ ఫీజు లేకుండా మే 1 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇప్పటికే ఈ ఎగ్జామ్ పరీక్ష దరఖాస్తు గడువును 2 సార్లు పెంచారు. జనరల్, బీసీ విద్యార్థులు రూ.750, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు రూ.550 అప్లికేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. మే 5వ తేదీ నుంచి ఆన్ లైన్ లో హాల్టికెట్స్ డౌన్లోడ్ చేసుకునే అవకాశం ఉంటుంది. మే 18న ఎంట్రన్స్ ఎగ్జామ్ నిర్వహిస్తారు.

# 30న సచివాలయం ప్రారంభోత్సవం...

మొదటిపేజీ తరువాయి..

జాగ్రత్తగా తరలించాలని, ముఖ్యమైన ఫైళ్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉమ్మడి ఎపిలో గతంలో విసిరేసినట్లుగా ఉన్న సచివాలయాన్ని అదే ప్రాంతంలో కొత్తగా అధునాతనంగా నిర్మించారు. హుస్సేన్ సాగర్ తీరాన ధవళకాంతులతో తెలంగాణ రీవికి దర్పణంలా నిలుస్తున్నది. హిందూ, దక్కనీ, కాకతీయ శైలుల మేళవింపుతో నిర్మాణాలు చేపట్టారు. ఈ నెల 30న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభం కానున్నది. సీఎం కేసీఆర్ జూన్ 27, 2019న కొత్త సచివాలయానికి శంకుస్థాపన చేశారు.

సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు అద్దంపట్టే కళాకృతులను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. దేశంలో మరే ఇతర రాష్ట్రం లో లేనివిధంగా ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా ఆధునిక నిర్మాణ పద్ధతులతో భవనాన్ని నిర్మించామని వివరించారు. అత్యాధునిక హంగులతో కూడిన భవన సముదాయాన్ని నాలుగేండ్లలోపే పూర్తిచేసి, ప్రారంభానికి సిద్ధం చేశారు. ఇండో-పర్షియన్ నిర్మాణశైలిలో ఓ చారిత్రక కట్టడం తరహాలో దీనికి డిజైన్ చేశారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ షాపూర్‌జీ పల్లోంజీకి పనులు అప్పగించారు. ఈ భవన సముదాయ నిర్మాణ పనులు మంత్రి ప్రశాంత్‌రెడ్డి పర్యవేక్షణలో అత్యంత వేగంగా పూర్తయ్యాయి. రాష్ట్ర హైకోర్టు తరహాలోనే సచివాలయంపై నిర్మించిన డోమ్‌లు, రెండు డోమ్‌లపై నిర్మించిన జాతీయ చిహ్నాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. మొత్తం 34 డోమ్‌లను ఏర్పాటు చేయగా, సచివాలయానికి ముందు, వెనుక భాగాల్లో ఏర్పాటు చేసిన డోమ్‌లు అత్యంత ఎత్తైనవి. సుమారు 165 అడుగుల ఎత్తున ఉన్న డోమ్‌పై జాతీయ చిహ్నాలను ఏర్పాటు చేసారు. ఇందులో నీటి సరఫరా కోసం హైడ్రో న్యుమాటిక్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఓవర్ హెడ్ ట్యాంక్‌ను అత్యవసర సమయాల్లో మాత్రమే ఉపయోగించేలా తగిన ఏర్పాట్లు చేశారు. వర్షపునీటిని స్టోర్ చేసేందుకు సంపును ఏర్పాటు చేశారు. భవనంపై పడిన నీటిచుక్కకూడా వృథాకాకుండా అవి సంపులోకి చేరేలా చేసి జలసంరక్షణ ప్రాధాన్యతకు సచివాలయాన్ని మార్గదర్శిలా తీర్చిదిద్దారు.

చివాలయ ప్రాంగణంలో రెండు భారీ ఫౌంటెయిన్లను ఏర్పాటు చేశారు. 28 అడుగుల ఎత్తు, 58 అడుగుల వెడల్పుతో రెడ్ శాండ్‌స్టోన్‌తో వీటిని నిర్మించారు. నిజామాబాద్‌లోని కాకతీయుల కాలంనాటి నీలకంఠేశ్వర స్వామి ఆలయం, వనపర్తి రాజప్రాసాదాల్లోని శైలుల ఆధారంగా డోమ్‌లను తీర్చిదిద్దారు. గుజరాత్‌లోని సలంగ్‌పూర్ హనుమాన్ దేవాలయ నిర్మాణ శైలిని కూడా గుమ్మటాల్లో వాడారు. బయటివైపు



ఆకర్షణీయంగా కనిపించే తాపడాలన్నీ ఎర్ర ఇసుకరాతితో, మధ్యలోని బురుజు రాజస్థాన్‌లోని ధోల్‌పూర్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన ఇసుకరాతితో నిర్మించినట్టు అధికారులు చెప్పారు. ప్రఖ్యాత ఆర్కిటెక్ట్‌లు అయిన డాక్టర్ ఆస్కార్, పొన్ని కాన్సెసావోలు దీని డిజైన్ చేశారు.నూతన సచివాలయాన్ని గ్రీన్ కాన్సెప్ట్ విధానంలో నిర్మించారు. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చే విధంగా డిజైన్ చేశారు. చుట్టూ గదులు, మధ్యలో ఖాళీ స్థలం ఉంచారు. మొత్తం ఎనిమిది ఎకరాల స్థలాన్ని పచ్చదనం కోసం కేటాయించారు. పచ్చికతోపాటు మొక్కలను కూడా నాటారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో గ్రంథాలయాన్ని నిర్మిస్తున్నారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌వైపు 2,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంటీన్, అదే వరుసలో గుడి, బ్యాంకు, ఏటీఎం ఉంటా యి. సచివాలయ ప్రాంగణంలో రెండున్నర ఎకరాల్లో 560 కార్లు, 720 ద్విచక్ర వాహనాలు, నాలుగు బస్సులకు పార్కింగ్ సౌకర్యం కల్పించారు. సందర్శకులకోసం మరో 300 కార్లు పట్టేలా ఒకటిన్నర ఎకరాల్లో పార్కింగ్‌ను ఏర్పాటుచేశారు. రోజువారీ సందర్శకులు, అధికారులు, ప్రత్యేక సమావేశాల సందర్భంలో వచ్చే వాహనాలను దృష్టిలో ఉంచుకొని ఆ మేరకు సిద్ధం చేశారు. సచివాలయంలోని ఆరో అంతస్థులో సీఎం, చీఫ్ సెక్రటరీల చాంబర్లను ఏర్పాటు చేశారు. వీటితోపాటు సీఎం సిబ్బంది, ఆయన ప్రజలను కలిసేందుకు 'జనహిత' పేరుతో 250 మంది కూర్చునేవిధంగా సమావేశ మందిరం, మంత్రులు, అధికారులకు సరిపడా క్యాబినెట్ సమావేశం కోసం మరో హాలు, సీఎంను కలిసేందుకు వచ్చేవారికోసం ప్రత్యేక వెయిటింగ్ హాలును నిర్మించారు. కలెక్టర్లతో సమావేశాల నిర్వహణకు కూడా ప్రత్యేక సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేశారు. కనీసం 25 మంది విశిష్ట అతిథులతో ముఖ్యమంత్రి కలిసి భోజనం చేసేందుకు ఓ అత్యాధునిక డైనింగ్ హాలును కూడా నిర్మించారు. చివాలయ ప్రధాన ద్వారాన్ని నాలుగు భారీ తలుపులతో ఏర్పాటు చేశారు. తలుపులపై ఇత్తడి పూతతో నగిషీలను కూడా చెక్కించారు. ఆదిలాబాద్ అడవుల్లోని టేకు కలపను ఉపయోగించి నాగ్‌పూర్‌లో వీటిని తయారు చేయించినట్టు అధికారులు చెప్పారు. మొత్తం సచివాలయంలో 875 వరకు తలుపులు ఉండగా, ఇందులో దాదాపు 90 శాతం తలుపులు టేకు కలపతోనే తయారు చేశారు. కొన్ని మాత్రం ఇనుముతో చేయించినట్టు అధికారులు వెల్లడించారు.

వనానికి నలువైపులా వెడల్పైన మెట్లదారితోపాటు మూడు, నాలుగు చొప్పున భారీ లిఫ్టులను ఏర్పాటు చేశారు. ఏమైనా ఇబ్బంది తలెత్తితే వెంటనే కిందకు చేరుకునేలా ఇవి ఎంతో ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. ఫైర్ సేఫ్టీ వ్యవస్థను కూడా పటిష్టంగా ఏర్పాటు చేశారు. షార్ట్ సర్క్యూట్‌తో ఎక్కడా ఎలాంటి అగ్ని ప్రమాదాలకు తావులేకుండా ఉండేందుకు విద్యుత్ సరఫరా వ్యవస్థను ఎక్కడికక్కడ నిలిపివేసేలా తగిన ఏర్పాట్లు చేశారు.

# శ్రమ తెలియని శ్రామికురాలు..!



తీర్చుకోలేని చిన్ని ఆశలు అందనంత దూరంలో
నింగిలో మెరిసే నక్షత్రాల్లా ఊరిస్తుంటే...
తను సుఖసంతోషాలను మరచి రక్త మాంసాలను
కరిగిస్తూ తన అనుకునే వారికోసం ప్రతి క్షణం
శ్రమించే శ్రామికురాలు మగువ..!
ఆటవిడుపే....ఆదివారం అందరికీ
మగువకు తప్ప...చీకటి తీపి కలల్ని దాచుకొని...
అక్షయపాత్రే వలే అన్ని సమకూరుస్తూ
అందరినీ నిద్రపుచ్చి అలుపెరుగక ఉషోదయవేళ
ఉదయించే నిరంతరం శ్రమించే శ్రామికురాలు మగువ..!
కష్టాలను ఇష్టాలుగా స్వీకరించి కుటుంబ సభ్యులకు
ప్రేమానురాగాలు పంచి తాను మాత్రం గుండెల్లో అనంతమైన బాధను దాచుకొని...
కనులు తెరిచిన క్షణం నుండి చివరి దుప్పడి కప్పుకునే వరకు చెదరని చిరునవ్వుతో
నిరంతరం శ్రమించే
శ్రామికురాలు మగువ..!
పనిచేసే కార్మికులు పిడికిలెత్తి ఒక్కటైన రోజులా
కార్మికుల ఐక్యతకు నాంది పలికిన రోజులా
అవనిలా బాధ్యతలు మోసే మగువలకు కూడా చారిత్రాత్మక చైతన్యం రోజు రావాలని
కోరుకుంటు....
కార్మికులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు.

మంజుల పత్తిపాటి (కవయిత్రి )
9347042218
యాదాద్రి భువనగిరి జిల్లా

## జగిత్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని (మాతా శిశు) పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఏప్రిల్ 26 (ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రినీ (మాతా శిశు) పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆసుపత్రిలో నేత్ర శస్త్ర చికిత్సలకి అవసరమైన అన్ని



సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని, నేత్ర శస్త్ర చికిత్సలు త్వరగా ప్రారంభించాలని వైద్యులను ఆదేశించారు. గైనిక్ విభాగం లో ప్రసూతులకు సంబందించిన సౌకర్యాలను పరిశీలించి పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో సుపెరిండెంట్ రాములు, వైద్యులు, తదితరులు ఉన్నారు.

## క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం కమిటీల ఏర్పాటు

**జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్**

**జనగామ ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జనగామ జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కొత్త కమిటీల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ తెలిపారు. జిల్లా పరిధిలోని కాలేజీలు గ్రామ, మండల స్థాయిలో ఎన్.ఎస్.యు.ఐ. కమిటీ ల కోసం ఉత్సాహవంతులైన విద్యార్థులు, యువత ముందుకు రావాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను విద్యార్థులకు, యువత కి జరుగుతున్న అన్యాయాలను, ప్రశ్నించి గళమెత్తడానికి, నిజమైన బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యులు కావడానికి 9676450777 నెంబర్ కి సంప్రదించగలరని అభిగౌడ్ యువతకు పిలుపునిచ్చారు.



## 26, 27 వార్డులలో రెండో విడత కంటి వెలుగు

**జనగామ ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** తెలంగాణ సిఎం కెసిఆర్ తలపెట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం 26, 27 వార్డులలో ఈ సేవ ప్రక్కన బస్తీ





దవాఖానలో బిఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి సోమిరెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం పల్లవి మాట్లాడుతూ.... పట్టణ ప్రజలు అందరు ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రోగ్రామ్ లో పాల్గొన్న జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య, డాక్టర్స్, హెడ్ నర్సులు ఆశా వర్కర్స్, అంగన్వాడి టీచర్స్ ఆర్పిలకు పల్లవి కృతజ్ఞతలు తెలిపారు.

# మేడే ను విజయవంతం చేయాలి

**చిల్పూర్ ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామ సిపియం పార్టీ సమావేశం గ్రామ కార్యదర్శి సాదం శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ.... చిల్పూర్ మండలంలోని సిపియం పార్టీ నాయకులు సిఐటియు ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు. ఆటో యూనియన్. తాపీ మేస్త్రీ యూనియన్, ఆశవర్కర్, అంగన్ వాడి, గ్రామ పంచాయతీ వర్కర్స్, ట్రాక్టర్ యూనియన్, వారు మే 1 న మేడే ఉత్సవాలను అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని. ఎందుకంటే యాంత్రిక యుగం రాకముందు మనిషి గంటల కొద్దీ పనిచేసేవాడు. అదొక బానిస బతుకు. మనిషి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు. యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏవిధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ, చైతన్యం కూడా పెరిగాయి. అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. 1923లో మొదటిసారి భారతదేశంలో 'మే డే'ను పాటించడం జరిగింది. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మే డే' ను పాటించడం జరుగుతుంది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటిత రంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ %--% సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలులో లేవు. మళ్ళీ మార్కెట్ శక్తులు పాత పరిస్థితులకు ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాయి. ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరుస్తుందని, ఈ మే డే నాడు కొత్త స్ఫూర్తిని రగిలిస్తుందని ఆశిద్దాం. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, మొదలైన పీడక వర్గాలు శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు



సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. ప్రపంచ శాంతిని అసలు ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన చారిత్రక సందర్భం కూడా ఇదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమీటి సభ్యులు పోలు సంపత్, నాయకులు గద్ద కుమార్, ఊరడి రవి, సాదం మహేష్, సాదం రాజు, పోలు శ్రీనివాస్, సాదం చెంద్రయ్య, ముడిక బీమయ్య, నారబోయన బిక్షపతి, ఊరడి మల్లయ్య, సాదం రామరాజులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు రూ. 50 వేల నష్టపరిహారం చెల్లించాలని భాజపా ధర్నా

**నర్మెట్ట ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నిన్న రాత్రి అకాల వర్షాలు, ఈదురుగాలులతో పంటలు దెబ్బతిన్న రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నర్మెట్ట చౌరస్తా లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి హాజరయ్యారు అనంతరం మాట్లాడుతూ.... ఒకవైపు రైతులు పంట నష్టపోయి ఏడుస్తుంటే మరోవైపు ఆత్మీయ సమావేశాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు కోలాటలు, డీజే డాన్స్ లు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టి ఆరు కాలాలు కష్టపడి పండించిన పంట తీరా చేతికొచ్చే సమయానికి నీటిపాలు కావడంతో రైతులకు కన్నీళ్ళే మిగిలాయన్నారు. ప్రభుత్వ అధికారులు సందర్శించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ప్రతీ గింజను కొనుగోలు చేయాలన్నారు. దాన్యం కొట్టుకుపోయిన రైతులకు నష్ట పరిహారం ఎకరానికి 50 వేల రూపాయలు వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ పంట నష్టం జరిగినా పట్టించుకోని సీఎం కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. రైతే రాజని మాట్లాడుతున్న పాలకులు వారిని ఎందుకు ఆదుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా పథకం రాష్ట్రంలో అమలు చేయకుండా, రైతులను గోస పెడుతున్న కల్వకుంట్ల నియంత పాలనను అంతమొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ బల్ల



శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శానబోయిన మహిపాల్, మండల కార్యదర్శి ధరావత్ వినోద్కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్, గిరిజన మూర్చా మండల అధ్యక్షులు కొర్ర సాయినాథ్ ,మాజీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బైకన్ రంజిత్, భూత్ అధ్యక్షులు ఇట్టబోయిన రాజు, కృష్ణమూర్తి, పాతూరి నారాయణరెడ్డి, జహంగీర్, సీనియర్ నాయకులు సిద్ధులు, రమేష్, శంకరయ్య మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వాన నష్టపరిహారంకై రోడ్డు ఎక్కిన రైతులు

● మద్దతు తెలిపిన సిపిఐ

**జనగామ ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వడగండ్ల వాన వలన వేలాది ఎకరాలలో వరి చేను పూర్తిగా దెబ్బతిని నేలమట్టమైనాయి. చేతికొచ్చిన పంట అందకుంట పోయింది. కనీసం గడ్డి కూడా చేతికొచ్చే పరిస్థితి లేదు. వరి కోసుకున్న కొద్ది మంది రైతులు ఐకెపి సెంటర్లలో వడగండ్ల వానతో తడిచి ముద్దైపోయినవి. వాటిని ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిన అవసరం ఏర్పడ్డది. అలాగే మామిడి తోటలు కూడా పూర్తిగా దెబ్బతిని కాయలన్నీ రాలిపోయిన పరిస్థితి ఏర్పడ్డది. జనగామ జిల్లాలోని జనగామ లింగాల ఘనపూర్,రఘునాథ్ పల్లి నర్మెట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాలలో ని రైతులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. బుధవారం జనగామ మండలంలోని అడవి కేశవాపురం గ్రామంలో స్త్రీ పురుషులు వందలాది మంది వంటలు మాని రోడ్డెక్కి రాస్తా రోకో. నిర్వహించారు న్యాయమైన ఈ పోరాటానికి జనగామ జిల్లా సిపిఐ నాయకులు మద్దతు తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలు మానే కేంద్ర ప్రభుత్వము జాతీయ విపత్తు నిధి నుండి ఎకరా ఒక్కంటికి తక్షణమే 30 వేల రూపాయలు ఇవ్వాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల సహాయ నిధి కింద కనీసం 20 వేల రూపాయలు ఇచ్చి రైతుల్ని ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేస్తుంది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వము రెవెన్యూ వ్యవసాయ అధికారులను గ్రామాలకు పంపి పంటల వారిగా రైతుల వేసిన పంటల వివరాలు సేకరించి నష్ట పరిహారాన్ని గుర్తించి రైతుల అకౌంట్లో డబ్బులు దమచేయాలని సిపిఐ పార్టీ



జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, సభ్యురాలు పాతూరు సుగుణమ్మ, జనగామ జిల్లా రైసంగ ప్రధాన కార్యదర్శి ఆది సాయన్న, జనగామ జిల్లా రైసంగ సహాయ కార్యదర్శి సోమయ్య, జిల్లా నాయకులు గుర్రం మధు, సిపిఐ నర్మెట మండల పార్టీ కార్యదర్శి పాతూరి ప్రశాంత్ పాల్గొన్నారు.

## వడగండ్ల వాన వల్ల దెబ్బతిన్న పంటలు పరిశీలించిన కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ (కొత్తగూడ) గ్రామాలలో వడగళ్ల వాన వల్ల దెబ్బతిన్న పంట పొలాలను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి జిల్లా కలక్టర్ సి.హెచ్. శివలింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వడగళ్ల వాన వల్ల దెబ్బతిన్న పంటలు, చనిపోయిన పశువుల వివరాలను ఆస్తి నష్ట వివరాల సేకరణ కోసం ప్రత్యేక అధికారులను నియమించామని వారు సమగ్ర నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి పంపించేందుకు నియమించామని రైతులు మనోధర్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఇప్పటికే ప్రత్యేక అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు పంట నష్టం వివరాలు తనిఖీలు నిర్వహిస్తూ సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నామని ఆయన అన్నారు. మళ్లీ వనగండ్ల వాన వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం చూసుకొని ఓపి ఎమ్మెస్ ఎంటర్ చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత



అధికారులతో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం టెలికాన్ఫరెన్స్ లు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆయనతో పాటు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, తాసిల్దార్ అన్వర్, సంబంధిత రైతులు ఉన్నారు.

## నష్టపోయిన వివిధ పంటల రైతులను ఆదుకోండి

**చిగురుమామిడి ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** భారీ ఈదురు గాలులతో ఉరుములతో పాటు వడగండ్లతో కురిసిన అకాల వర్షానికి రైతులు పండించిన వరి పంట మొక్కజొన్న పొద్దుతిరుగుడు వివిధ రకాల ధాన్యపు పంటలు మామిడి తోటలు కూరగాయల తోటలు తోపాటు తదితర పంటలు చిగురు మామిడి మండలంలో అన్ని గ్రామాల్లో చాలావరకు నష్టపోయినందున అట్టి రైతు ల వద్దకు సంబంధింత అగ్రికల్చర్ తో పాటు హార్టికల్చర్ రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పంట పొలాల దగ్గరికి వెళ్లి రైతులతో కలిసి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అట్టి రైతులకు నష్టపరిహారం వెంటనే అందించవలసిందిగా రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్లు ప్రారంభించి వారం రోజులు గడిచిన ఇప్పటివరకు కొనుగోలు చేయని ధాన్యం కొనుగోలు సెంటర్లలో కుప్పలు కుప్పలుగా ఉన్న ధాన్యంతో పాటు తడిసిన ధాన్యాన్ని సైతం వెంటనే కొనుగోలు చేసి మిల్లర్లకు తరలించాలి లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని అన్నారు.



## అడిషనల్ జిల్లా కోర్టు కొరకు హైకోర్టు జడ్జి కి వినతి

**హుజురాబాద్ ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** హుజురాబాద్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కంకణాల భగవాన్ రెడ్డి



ఆధ్వర్యంలో తెలంగాణ హైకోర్టు జడ్జి మరియు కరీంనగర్ పోర్ట్ పోలియో జడ్జి కె. లలిత ను తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి హుజురాబాద్ కోర్టుకు, అడిషనల్ జిల్లా కోర్టు కావాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అందుకు జడ్జి సానుకూలంగా స్పందించి అతి త్వరలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కనుకుంట్ల శంకర్, వైస్ ప్రెసిడెంట్ యతిపతి అరుణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఇరుమండ్ల జైపాల్ రెడ్డి, ట్రెజరీ సుంకనపల్లి రాము, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ వంగల పవన్ కుమార్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోనగిరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన తెలుగు స్కూల్ అసిస్టెంట్ కస్తూరి వేణుగోపాల్

**జగిత్యాల ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** ఎగడపల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సుద్దపల్లి లో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కస్తూరి వేణుగోపాల్ (ఆరవెల్లి) ఉపాధ్యాయునిగా, చిత్రకారునిగా, నృత్య దర్శకునిగా, గాయకుడిగా పాఠశాలకు తనదైన సేవలను అందిస్తున్నారు. గతంలో ఎనుగంటి వేణుగోపాల్ కథలు అనే అంశం మీద ఎం. ఫిల్. పూర్తి చేశారు. ఏపిల సెట్, యూజిసి నెట్ లలో కూడా ఉత్తీర్ణత సాధించారు. ప్రస్తుతం 'కరీంనగర్ జిల్లా శతక సాహిత్యం – సమగ్ర పరిశీలన' అనే అంశం మీద ఉస్మానియా యూనివర్సిటీలో పరిశోధన చేసి పిహెచ్.డి. పట్టాను పొందారు. వారు ఈ గ్రంథంలో దాదాపు 200 మంది ప్రాచీన మరియు ఆధునిక కవులను వారి శతకాలను పరిచయం చేశారు. వీరు డాక్టరేట్ పొందిన సందర్భంగా వనమాల గంగాధర్ రజని, అలిశెట్టి విజయలక్ష్మి రాజగోపాల్, అలిశెట్టి రాజేష్ బాబు లక్ష్మి ప్రియాంక, అడిచెర్ల శ్రీనివాస్ లక్ష్మీప్రసన్న, కూతుర్ల శృతి ప్రశాంత్, వైష్ణవి రాజశేఖర్, పలువురు మిత్రులు, విద్యావేత్తలు, తోటి ఉపాధ్యాయులు ప్రశంసించి అభినందించారు.



## డి.ఎస్.పి. ప్రకాష్‌కు మాతృవియోగం

**పరామర్శించిన జగిత్యాల ఎస్పీ భాస్కర్**

**జగిత్యాల ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** డిఎస్పీ ప్రకాష్ తల్లి నర్సు భాయి అనారోగ్యంతో బాధపడుతు మరణించగా వారి స్వగ్రామం అయన అదిలాబాద్ జిల్లా బోధ్ లో అంత్యక్రియల కు జిల్లా ఎస్పీ



ఎగ్గడి భాస్కర్ హాజరై భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డిఎస్పి ప్రకాష్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. నివాళులు అర్పించిన వారిలో మెట్ పల్లి డిఎస్పి రవీంధ్ర రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర పంటలబీమా అవసరాన్ని గుర్తించాలి!

పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షంతో అన్నదాతల నెత్తిన పిడుగుపడింది. పెట్టిన పెట్టుబ డులు వర్షార్పణం అయ్యాయి. పంటలు వస్తే అప్పులు తీర్చి..మళ్లీ కొత్త పంటలు వేద్దామన్న ఆలోచనతో సాగుతున్న తరుణంలో గాలివాన దొంగదెబ్బతీసింది. ఈ నెలలోనే వరుసగా రెండుమూడు సార్లు కురిసిన అకాల వర్షాలు రైతులను కోలుకోకుండా చేశాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. భారీ వర్షంతో రాష్ట్రం అతలాకుతలం అయింది. ఈదురు గాలులు, కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. వడగండ్ల వానలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికొచ్చిన పంటలు నాశనం అయ్యాయని ఆందోళన లకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట.. చేతికొచ్చే సమయంలో నీళ్లపాలవుతుండంపై అన్నదాతలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సమయంలోనే ప్రభుత్వం పెద్ద మనసు చేసుకోవాలి. ఉదారంగా సాయం ప్రకటించాలి. నష్టాల అంచనాలతో కాలక్షేపం చేయకుండా... కాలయాపన జరక్కుండా అధికార యంత్రాంగాన్ని రంగంలోకి దింపాలి. జిల్లాల వారీగా పంటనష్టాలను తక్షణం లెక్కలు వేయాలి. గ్రామాల వారీగా పంట నష్టాలను గుర్తించాలి. రైతులకు భరోసా ఇవ్వాలి. అధైర్య పడకుండా చూడాలి. సమీక్షలతో కాకుండా చేయూతతో వారిని అక్కున చేర్చుకోవాలి. నిజానికి వారి రెక్కల కష్టం వరుణుడి ప్రకోపానికి వర్షార్పణం అయింది. ఏ రైతును కదిలించినా కన్నీళ్ళే వస్తున్నాయి.. అప్పటిదాక పంటను చూసుకొని మురిసిపోయిన రైతును.. ఉప్పెనగా విరుచుకుపడ్డ వడగాళ్ల వాన కోలుకోకుండా చేసింది. కళ్ల ముందే ధాన్యం కొట్టుకుపోతుంటే ఏమీ చేయలేని నిస్సహాయుడిగా నిలిచిపోయాడు. నోటికాడికి వచ్చిన పంట... చేతికి రాకపోవడంతో లబోదిబోమంటున్నారు. పంట చేతికొచ్చే దశలో వడగండ్లు కురిసి నష్టాన్ని మిగిల్చింది. మొక్కజొన్న, వరి, మామిడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పలుచోట్ల ఉరుములు, మెరుపు లతో కూడిన వర్షం పడుతోంది. దీంతో వరి,మామిడి పంటలకు తవ్రనష్టం కల్గింది. గాలి దుమారానికి మామిడి పంట నేలరాలడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మరికొన్ని చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి వరద నీరు చేరడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి బస్తాలు తడవడంతో కన్నీటి పర్యంతం అవుతు న్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మంగళవారం కురిసిన అకాల వర్షం



అన్నదాతను ఆగం జేసింది. పలుచోట్ల వడగండ్లు కురవడంతో చేతికొచ్చిన పంట నేలరాలింది. ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. పలుచోట్ల ఇండ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. భారీ చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. ఆరబెట్టిన ధాన్యం వర్షపు నీటికి కొట్టుకు పోయింది. వడ్ల కుప్పలపై టార్పాలిన్లు కప్పినా ఈదురు గాలులకు ఎగిరిపోయి ధాన్యం తడిసిపోయింది. రైతు పుట్టి ముంచిన అకాల వర్షాలు.. పంటలన్నీ వర్షార్పణం కావడంతో బోరున విలపిస్తున్న కర్షకుల కన్నీరు తుడవాలి. వేలాది ఎకరాల్లో కోట్లాది విలువ చేసే పంటలు దెబ్బతిన్నాయి. వరి ధాన్యం కొట్టుకు పోయింది. మామిడి నేలరాలింది. అరటి పంటలు ధ్వంసం అయ్యాయి. కూరగాయ పంటలు నేలపాలయ్యాయి. ఇలా ఒక్కో రైతుది ఒక్కో దీనగాథలా ఉంది. అకాల వర్షాలు రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలు నిలువునా ముంచేశాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకుందామనే ఆశతో ఎదురు చూసిన అన్నదాతను వడగళ్లు, ఈదురు గాలులు కోలుకోలేని దెబ్బతీశాయి. ఒక్కసారిగా విరుచుకుపడ్డ వర్షాలు చేతికందాల్సిన పంటను నేలపాలు చేశాయి. ఎన్నో కష్ట నష్టాలకు ఎదురొడ్డి పండించిన పంటను అకాల వర్షం తుడిచిపెట్టుకు పోతుంటే చేష్టలుడిగి చూస్తుండి పోయాడు. తెలంగాణలో ఇటీవలే దెబ్బతిన్న పంటలను సిఎం కెసిఆర్ పరిశీలించారు. కేంద్రం ఇచ్చే సాయం కోసం ఎదురుచూడకుండా ఎకరాకు పదివేల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆ సాయమే ఇంతవరకు అందలేదు. ఈ క్రమంలో ఇంకా ఆలస్యం చేయ కుండా వెంలనే అధికారులను పురమాయించాలి. వారికి అండగా ఉండేలా సాయం ప్రకటించాలి. కేంద్రం కూడా ఉదారంగా సాయం అందించాలి. అవసరమైతే నష్టపోయిన రైతుల జాబితా తెప్పించుకుని నేరుగా వారికి పంటనష్ట పరిహారం చెల్లించాలి. ఇందుకోసం ఎంత ఖర్చయినా వెనకడకుండా.. అవసరమైతే రైతులకు ఉన్న బ్యాంక్ రుణాలను కూడా మాఫీ చేయాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర నష్టం జరిగింది. దీనిపై రాష్ట్రాలు, కేంద్రం కలసి తోణం ఆదుకునే ప్రయత్నాలు చేయాలి. నిజానికి విపత్తు సాయం కింద కొంత నిధిని కేంద్ర,రాష్ట్రాలు కలపి ఏర్పాటు చేస్తే బాగుండేది. ఎక్కడ ఎప్పుడు ఎలాంటి విపత్తు కలిగినా ఆదుకునేలా ప్రత్యేక యంత్రాంగం ఉండాలి. ప్రత్యేక నిధులు ఉండాలి. ఈ నిధులను తఓణం రైతులకు అందించేలా చూడాలి. అలాగే సమగ్ర పంటల బీమా అన్నది దేశానికంతటికీ ఒకేలా ఉండేలా చొరవ తీసుకోవాలి. బీమా కంపెనీలు తక్షణం నష్టం అంచనావేసి పంట నష్టాన్ని అందించాల చూడాలి. రైతుల సంక్షేమం గురించి ఉపన్యాసాలు ఇస్తున్న పాలకులు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి. కార్యాచరణ సిద్ధం చేయాలి. దేశంలో ఉన్న ఇనస్ఊరెన్స్ కంపెనీలతో చర్చించి సమగ్ర పంటలబీమా పథకం రచించాలి. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వాలతో ప్రమేయం లేకుండా సాయం అందేలా చ ఊడాలి. అప్పుడే రైతులకు భరోసా దక్కగలదు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## స్నేహం విలువ

గోపి, బాలు మంచి మిత్రులు.ఇద్దరూ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్నారు. చదువులో ఇద్దరు పోటీ పడతారు. గోపి మంచి గాయకుడు. బాలు పక్షులు, జంతువులు, వివిధ రకాల శబ్దాలను అనుకరించే మిమిక్రీ కళాకారుడు.

వారి కళలలో మంచి పేరు రావడంతో వారు ఇద్దరు కలసి వివిధ




కార్యక్రమాలలో ప్రదర్శన ఇచ్చేవారు . అయితే గోపి పాటలకు ప్రేక్షకులు చప్పట్లు కొడితే, బాలు మిమిక్రీ కి చప్పట్లు, ఈలలు, కేకలు వేసే వారు. ప్రతి ప్రదర్శనలో ఇలా జరగడంతో గోపి తనకన్నా బాలుకే ఎక్కువ ప్రశంసలు వస్తున్నాయని బాలుపై ఈర్ష్య పెంచుకోసాగాడు. ఏదైనా ప్రదర్శన వస్తే బాలుని పిలవకుండా తను ఒక్కడే వెళ్ళడం మొదలు పెట్టేవాడు.

బాలు మాత్రం తన ప్రదర్శనకు గోపిని పిలిచేవాడు. కాని తన కన్నా బాలుకే ఆదరణ పెరుగుతోందని అసూయతో గోపి వెళ్ళేవాడు కాదు.

అలా బాలు స్నేహాన్ని దూరం చేసుకోసాగాడు గోపి. కాని ఇదంతా పట్టించుకోకుండా, బాలు స్నేహానికి విలువ ఇచ్చేవాడు. గోపి, బాలు ఇంటికి పోకపోయినా, బాలు మాత్రం గోపి ఇంటికి పోయేవాడు. గోపి ఇల్లు ఊరి చివరన ఉంటుంది. చుట్టు పక్కల ఇరుగు, పొరుగు ఉండేవారు కాదు. ఒకరోజు హఠాత్తుగా గోపి ఇంటిలోకి దొంగలు చొరబడ్డారు. ఆ సమయం లో ఇంటిలో ఉన్న గోపిని, వాళ్ళ అమ్మ, నాన్నని తాళ్ళతో కట్టేసి దొంగలు డబ్బులు, బంగారం మూట కట్టుకుంటున్నారు. అంతలో గోపి కోసం వచ్చిన బాలు దొంగలున్నారని గ్రహించి, చాటునుండి పోలీసు సైరన్ లా కుయ్..కుయ్..కుయ్ అని అరవసాగాడు. ఆ శబ్దానికి అదిరి పడ్డ దొంగలు పోలీసులు వచ్చారని మూటను అక్కడే వదిలేసి పలాయనం చిత్తగించారు.

దొంగలు వెళ్ళిపోయారని నిర్ధారించుకున్న బాలు, గోపి ఇంటిలోకి వెళ్లి, వాళ్ళ కట్లు విప్పాడు. సమయానికి బాలు రాకపోయుంటే తమ డబ్బు,నగలు పోయుండేవని ఆవేదన చెంది, బాలుకి కఅతజ్ఞతలు తెలిపారు. బాలు స్నేహానికి తను విలువ ఇవ్వ లేదని గోపి సిగ్గుతో తల దించుకున్నాడు. తమని దొంగలను నుండి బాలు కాపాడిన విషయం పాఠశాలలో ఉపాధ్యాయులకు గోపి చెప్పాడు. పాఠశాల వార్షికోత్సవం లో బాలుని ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి సన్మానించగా, బాలు గోపిని కూడా సన్మానించాలని కోరగా ఇద్దరిని సన్మానించి, బాలు స్నేహానికిచ్చే విలువకు అందరూ చప్పట్లు కొడుతుండడంతో గోపి కళ్ళు చెమర్చాయి. అదిగమనించిన బాలు గోపి కళ్ళు తుడిచి భుజం తట్టాడు. అప్పటినుండి గోపి బాలు స్నేహాన్ని వదలలేదు.ఇద్దరూ కలిసి ప్రదర్శనలు ఇవ్వడం కొనసాగించారు

- కయ్యూరు బాలసుబ్రమణ్యం
77802 77240

# ఏప్రిల్ 27... తెరాస (భారాస) ఆవిర్భావ దినం

## తెలంగాణ సాధనలో తెరాస పాత్ర సింహావలోకనం

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఏప్రిల్ 27 మరిచి పోలేని రోజు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా తే.రా.స పార్టీ ఆవిర్భవించిన రోజు. ఆనాడు కేసీఆర్ మరి కొందరి భాగస్వామ్యంతో తె.రా.స ఉద్యమ పార్టీ ఏర్పాటు జరగక పోతే, నేటి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తెలంగాణ ప్రజల చిర కాల వాంచితంగానే మిగిలి పోయి ఉండేదేమో. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన తొలి దశలో ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమం స్వార్థ ప్రయోజనాల కారణంగా చల్లారిపోగా, మలి దశ ఉద్యమం కేసీఆర్ సమర్థ నాయకత్వం, వ్యూహాత్మక ఎత్తుగడలు, ప్రణాళికా బద్ధమైన కార్యక్రమాలు, రాజకీయ జేఏసీ ఏర్పాటు, ఉద్యోగ, స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు, గ్రామ గ్రామాన ఉద్యమ రూపాలు, ప్రధానంగా ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని కల్పించిన నేపధ్యం వెరసి లక్ష్య సాధనకు దోహదం అయింది.

తొలిదశ తెలంగాణ ఉద్యమం, మలిదశలో తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ ప్రారంభించిన కార్యక్రమాలు కేసీఆర్ పై తొలగని ప్రభావం చూపాయి.




2001లో కొత్తగా ఉత్తరాఖండ్, జార?ండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ఏర్పాటు నేపధ్యం తెలంగాణ ఏర్పాటు సాధ్యాసాధ్యాల గురించి చర్చలకు తెర లేపాయి.

ఈ క్రమంలోనే తెలంగాణ ఉద్యమకారులతో ఏర్పాటుచేసిన సమావేశాల్లో రాష్ట్ర సాధన ఉద్యమం గురించి కేసీఆర్ విస్తృతంగా చర్చించారు. ఫలితంగా ప్రజల మనోభావాలకు అనుగుణంగా, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటుచేయాలన్న ఆలోచనను బలపరిచాయి. ఫలితంగా, 2001 ఏప్రిల్ 27 న కల్వకుంట్ల చంద్రశేఖరరావు అప్పటి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి పదవికి, శాసనసభా సభ్యత్వానికి, తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, తన ఆలోచనలతో ఏకీభవించిన కొందరు

నాయకులతో కలిసి తెరాసను ఏర్పాటు చేశారు. నిజాం మనుమరాలు సలీమా బాషా (అస్మత్ బాషా కుమార్తె), ఆమె కుమార్తె రఫత్‌షా ఆజంపురాలు తెలంగాణకు మద్దతు ప్రకటించారు. పాతబస్తీలోని ముస్లిం వర్గాలు తెలంగాణకు వ్యతిరేకం కాదని అన్నారు. 2001 ఏప్రిల్ 27న కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం జలదృశ్యంలో టీఆర్?ఎస్? పార్టీ పురుడు పోసుకుంది. సుదర్శన్ రావు, నాయిని నర్సింహారెడ్డి, హన్మంతరావు, గాదె ఇన్నయ్య, వి. ప్రకాశ్ , నిమ్మ నర్సింహారెడ్డి, నారాయణరెడ్డి, గొట్టె భూపతి, మందాడి సత్యనారాయణరెడ్డి, హరీశ్ రావు తదితరులు ఆనాటి కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు. సుమారు ఏడాదికి పైగా జలదృశ్యం లోనే టీఆర్ ఎస్ పార్టీ కార్య కలాపాలు సాగాయి. 2001 మే 17న కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించిన బహిరంగ సభ ఉమ్మడి ఏపీ రాజకీయాల్లో పెను మార్పులకు బీజం వేసింది. జేఎంఎం చీఫ్, అప్పటి జారండ్ సీఎం శిబూ సోరె న్ ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొన్ని రోజుల తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి కార్యకలాపాలు నందినగర్, హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి మారాయి. ఆరు నెలల తర్వాత ఎమ్మెల్యే కాలనీలోని మాజీ మంత్రి వేదంతరావు ఇంటికి పార్టీ కార్యాలయాన్ని మార్చారు. 2004లో వైఎస్ ప్రభుత్వం బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లో ప్రస్తుతం తెలంగాణ భవన్? ఉన్న స్థలాన్ని టీఆర్ఎస్ కు కేటాయించింది. రేకుల షెడ్డు వేసి టీఆర్?ఎస్? పార్టీ ఆఫీసు నిర్మాణాన్ని ప్రారంభించారు. 2006లో తెలంగాణ భవన్ ను ప్రారంభించారు.

పార్టీకి సైద్ధాంతిక భూమిక కల్పించడం దగ్గర్నుంచి కార్యాచరణను నిర్దేశించడం వరకు , తెలంగాణ సమాజాన్ని, దేశ రాజకీయ వ్యవస్థ స్వభావాన్ని లోతుగా అధ్యయనం చేసి, అర్థం చేసుకుని, తెలంగాణ ఉద్యమ వ్యూహానికి రూపకల్పన చేశారు కేసిఆర్. స్ట్రీట్ ఫైట్ స్థానంలో స్టేట్ ఫైట్ ఉండాలని భావించి , అందుకు వాహకంగా తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్ )ని ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దారు.

2004లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల పొత్తు పెట్టుకుని, టిఆర్ఎస్ 26 మంది ఎమ్మెల్యేలను, 5 మంది ఎంపిలను గెలుచుకుంది. తద్వారా శాసనసభ, లోకసభలలో స్థానాలను పొందింది. టిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ కేంద్ర మంత్రిగా కొంతకాలం పనిచేశారు. కొంతకాలం పోర్ట్‌ఫోలియో లేకుండా కూడా కొనసాగారు. 2006 లో తన మంత్రిత్వ శాఖకు రాజీనామా చేశారు. సెప్టెంబర్ 2006 లో కెసిఆర్ కరీంనగర్ లోక్‌కు రాజీనామా చేసి ఉప ఎన్నికలో భారీ మెజారిటీతో గెలిచారు. ఏప్రిల్ 2008 లో, టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించి, రాష్ట్ర ప్రభుత్వం నుండి వైదొలిగారు. కానీ, ఈ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ 7 ఎమ్మెల్యే, 2 లోక్సభ స్థానాలను మాత్రమే నిలుపుకో గలిగింది. 2009 ఎన్నికలలో టిటిపి పొత్తుతో టిఆర్ఎస్ 10 ఎమ్మెల్యే సీట్లు, 2 ఎంపి సీట్లు మాత్రమే గెలుచుకో గలిగింది.

తెలంగాణ రాష్ట్ర సమితి 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు, నాటి కాంగ్రెస్ అధినేత్రి సోనియాతో కరీంనగర్‌లో ప్రత్యేక తెలంగాణ ఇస్తామని ప్రకటింప జేయడం, రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ అంశాన్ని చేర్చడం, యూపీఏ కనీస ఉమ్మడి ప్రణాళిక (కామన్ మినిమమ్ ప్రోగ్రాం)లో తెలంగాణ అంశం చేర్చడంలో టీఆర్ఎస్ విజయం సాధించింది. తెలంగాణకు అనుకూలంగా దాదాపు 36 పార్టీలు లేఖ ఇవ్వడంలో ఢిల్లీ వేదికగా టీఆర్ఎస్ పార్టీ కృషి చేసింది. "కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో" అంటూ కేసీఆర్ నవంబర్ 29, 2009 న, కెసిఆర్ నిరవధిక నిరాహార దీక్షను చేపట్టారు. ఆయన దీక్షతో తెలంగాణలో ఉద్యమం ఉధృతం అయింది. డిసెంబర్ 7 న అఖిలపక్ష సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది. దీంతో దిగివచ్చిన యూపీఏ2 ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు దిశగా ప్రక్రియ ప్రారంభిస్తామంటూ 2009 డిసెంబర్ 9న ఒక ప్రకటన చేసింది. కానీ, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుంచి నిరసనలు వెల్లువెత్తడంతో డిసెంబర్ 23న ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. తెలంగాణ ఏర్పాటుపై అందరి అభిప్రాయాలను సేకరించేందుకు శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేసింది.

తెలంగాణ జెఏసి, అనేక సంస్థలు, ప్రొఫెసర్ కోదండరం దాని ఛైర్మన్‌గా టిజెఏసి ప్రారంభించిన పలు ఆందోళనలు, నిరసనలలో టిఆర్ఎస్ గ్రామస్థాయి నుండి చురుకుగా పాల్గొన్నారు. ఈ రాజకీయ ఐక్య కార్యాచరణ కమిటి ప్రత్యేక తెలంగాణ కోసం కేంద్రంపై ఒత్తిడిని తీవ్రం చేసింది. 2010 డిసెంబర్ 16న వరంగల్‌లో టీఆర్ఎస్ తలపెట్టిన మహా గర్జనకు 20 లక్షల మంది హాజరు అయ్యారు. శ్రీకృష్ణ కమిటీ నివేదిక సమర్పణ తర్వాత 2011 జనవరి నుండి టీఆర్ఎస్ అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది.



-ఆర్కె సంగనభట్ల
9440595494

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా 2013 అక్టోబర్‌లో తెలంగాణ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

2014 ఫిబ్రవరి 18న లోక్‌సభ, 20న రాజ్యసభ ఆమోదం తెలిపింది. మరో వైపు 2014 ఏప్రిల్‌లో సాధారణ ఎన్నికలు జరుగగా, మే 16న ఫలితాలు వచ్చాయి. తెలంగాణలోని 119 అసెంబ్లీ స్థానాలకు గాను టీఆర్ఎస్ 63, 11లోక్‌సభ స్థానాలను గెలుపొందింది. దీంతో తెలంగాణలో జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావంతో పాటు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. 2018 డిసెంబరు 7 న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ 88 స్థానాల్లో గెలుపొంది ఘనవిజయం సాధించి, డిసెంబరు 13 గురువారం మధ్యాహ్నం 1:25 నిమిషాలకు రాజ్ భవన్‌లో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు.

మలిసారి పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ధ్యేయంగా పార్టీని స్థాపించిన ఉద్యమ నేత కేసీఆర్ రెండు సార్లు అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా స్వయం పాలనా పగ్గాలు చేపట్టారు. తెలంగాణలోని సంఘాలు, విద్యార్థులు, రాజకీయ నేతల సహాయంతో ఉధృతంగా ఉద్యమం చేసి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన టీఆర్ఎస్, ఎన్నో ఆటుపోట్లను చవిచూసింది. ఎందరో పార్టీని వీడి వెళ్ళారు. ఎందరో చేరారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పూర్తి స్థాయి బలమైన రాజకీయ పార్టీగా మారింది. కేసిఆర్ నేతృత్వంలో ప్రస్తుతం భారతీయ రాష్ట్ర సమితిగా పేరు మార్చుకుని, జాతీయ రాజకీయాలలో కీలక పాత్ర పోషించదానికి ఉవ్విళ్లూరుతోంది.

# వ్యవస్థ సృష్టే బాల కార్మికులు!

భారత దేశంతో సహా ప్రపంచ వ్యాప్తంగా బాల కార్మిక వ్యవస్థ కొనసాగుతున్నది. ప్రపంచలో 5-17 సంవత్సరాల లోపు 16 కోట్ల 8 లక్షల పిల్లలు బాల కార్మికులుగా గుర్తించబడ్డారు. అత్యంత పేద దేశాలలో నలుగురిలో ఒకరు బాల కార్మికులుగా ఉన్నారు. బాల కార్మికుల్లో అత్యధిక సంఖ్యలో (29%) ఉప సహారా, ఆఫ్రికాలో నివసిస్తున్నారు. 2017 లెక్కల ప్రకారం ఆఫ్రికన్ దేశాలైన మాలి, బెనిన్, చాడ్ గనియా, బసావులలో 5 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో 50% పైగా బాల కార్మికులుగా పని చేస్తున్నారు. వ్యవసాయ రంగంలో ప్రపంచ వ్యాపితంగా బాలకార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఆర్థిక అవసరాల రీత్యా తమ పిల్లలను తల్లిదండ్రులే బాల కార్మికులుగా నియమిస్తున్నారు. ప్రపంచం లోని 10 దేశాలలో బాల కార్మికులు పడరాని పాట్లు పడుతున్నారు.



ఇందులో సుడాన్, ఉగాండా, కాంగో మొదటి స్థానాల్లో ఉన్నాయి. బాల కార్మిక వ్యవస్థలో భారతదేశం 6వ స్థానంలో ఉంది.

భారతదేశంలో బాల కార్మికులు: అధికార మార్పిడి జరిగి 76 సంవత్సరాలైనా 2001 జనాభా లెక్కల ప్రకారం దేశంలో దేశంలో 5 నుంచి 14 సంవత్సరాల వయస్సులో ఉన్న బాల కార్మికులు కోటి 26 లక్షల మంది ఉన్నారు. వీరిలో 12 లక్షల మంది ప్రమాదకర వృత్తుల్లో ఉన్నారు. బెల్జియం దేశ జనాభా కన్నా వీరు ఎక్కువ. యూనిసెఫ్ ప్రకారం దాదాపు సగం మంది, ప్రణాళిక సంఘం అంచనా ప్రకారం 43% పిల్లలు 8వ తరగతిలోపే బడి మానేసి బాల కార్మికులుగా మారారు. ఇది షెడ్యూల్డ్ కులాల్లో 55%, షెడ్యూల్డ్ తెగల్లో 63%గా ఉంది. మరో సంస్థ ఇంట ర్నేషనల్ కాన్ఫెరెన్స్ ఆఫ్ ఫ్రీ ట్రేడ్ యూనియన్ ప్రకారం భారత దేశంలో ఆరు కోట్ల మంది బాల కార్మికులు ఉన్నారు. అనధికార గణాంకాల ప్రకారం బాల కార్మికుల సంఖ్య 10 కోట్లు. భారత మొత్తం జనాభాలో వీరు 14% కాగా, కార్మికుల్లో 4%గా ఉన్నారు. 2017 గణాంకాల ప్రకారం వివిధ రకాల బాల కార్మికులు 33 మిలియన్లగా ఉన్న ఆసియా లోని ప్రముఖ దేశాల్లో భారత దేశం ఒకటి. భారతదేశంలోని పది మంది పిల్లల్లో ఒకరు జీవనోపాధి కోసం పని చేస్తున్నారు. దేశంలో అతిపెద్ద బాల కార్మికుల యజమానుల ఉన్న రాష్ట్రాలు బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర. ప్రపంచ మొత్తం మీద అత్యధిక బాల కార్మికులు భారత దేశంలోనే ఉన్నారు. దేశంలోని వ్యవసాయ రంగంలో ఎక్కువగా బాల కార్మికులు ఉన్నారు.బాల కార్మికులు అసంఘటిత రంగంలో పని చేస్తున్నారు. వీరికి వేతనం తక్కువ, పని గంటలు ఎక్కువ. వజ్రాల చెక్కుడు పరిశ్రమ, శివకాశిలోని మందు గుండు పరిశ్రమ, జైపూర్‌లోని రాళ్ల చెక్కుడు పని, ఫిరోజాబాద్ అద్దాల పరిశ్రమల్లో, మురా దాబాద్‌లోని లోహ పరిశ్రమ, ఆలీఘర్‌లోని తాళాల పరిశ్రమ, మీర్జాపూర్ తివాచీల తయారీలోనూ, మార్కాపూర్‌లోని పలకల తయారీ పరిశ్రమ మొదలైన పరిశ్రమల్లో ప్రధానంగా పని చేస్తున్నారు. ఈ పరిశ్రమల్లో పని చేసే బాల కార్మికులు అనేక రుగ్మతలకు గురవుతున్నారు. తివాచీల తయారీ పరిశ్రమల్లో పని చేసే బాలలు కంటి చూపు కోల్పోతున్నారు. శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారు. కశ్మీరులోని తివాచీల పరిశ్రమలో పని చేస్తున్న వారిలో 60% మంది క్షయ, ఆస్తమా వ్యాధులతో బాధపడుతున్నారని అనేక సర్వేలు చెబుతున్నాయి. ఫిరోజాబాద్‌లోని గ్లాస్, గాజుల పరిశ్రమల్లో పిల్లలు ఆస్తమా, బ్రాంకైటీస్, కంటి సంబంధిత రోగాలకు గురవుతున్నారు. శివకాశి టపాకాయల పరిశ్రమల్లో పేలుళ్ళు సంభవించి ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ముగ్గురులో ఇద్దరు శారీరక హింసకు గురవుతున్నారు. 50% మంది ఏదో ఒక రూపంలో లైంగిక వేధింపుల బారినపడుతున్నారు. వీరిలో 21%మంది అత్యంత తీవ్రమైన వేధింపులకు గురవుతున్నారు.

ప్రపంచ మైకా ఉత్పత్తిలో భారత్ 60% వాటా కలిగి ఉంది. ది సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ మల్టీనేషనల్ కార్పొరేషన్ ప్రకారం ప్రపంచంలోని మైకోలో నాలుగవ వంతు జార?ండ్, బీహార్ నుండి వస్తున్నది. ఈ అక్రమ గనుల్లో 22 వేల మంది పిల్లలు పని చేస్తున్నారు. దేశంలో నిరక్షరాస్యత, నిరుద్యోగం ఎక్కువగా ఉన్న, పేద ప్రాంతాల్లో మైకా బెల్ట్ ఒకటి. హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆఫ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం బీహార్ జనాభాలో 33.74%, జార?ండ్ జనాభాలో 36.96% దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నారు. అందుకే ఈ రాష్ట్రాల్లో అధికంగా బాల కార్మికులు ఉన్నారు.

బాల కార్మిక చట్టాలు: భారత దేశంలో తీవ్రంగా ఉన్న బాల కార్మిక వ్యవస్థపై అనేక దేశాలు విమర్శలు చేయటంతో, బాలల రక్షణకోసం అంటూ పాలకులు కొన్ని చట్టాలు చేశారు. 1948 నాటి ఫ్యాక్టరీల చట్టం, 2005లో జాతీయ బాలల చట్టం, 2007 మార్చిలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఏర్పాటు, 2009లో విద్యా హక్కు చట్టం, 25-9- 2008లో బాల కార్మిక చట్టం, 1986 బాల కార్మిక ( నిషేధ, నిర్మూలన) చట్టంలో 16-62014 న సవరణలు, తిరిగి 2016లో చట్ట సవరణ, బాల, కౌమార లేబర్ చట్టానికి 31- 3- 2017లో సవరణ చేసిన చట్టం, 1-9- 2016న బాల కార్మిక (పీ & ఆర్) సవరణ చట్టం మొదలగు చట్టాలు పాలకులు చేసిన చట్టాల్లో కొన్ని. ఈ చట్టాలేవీ బాలలను బాల కార్మిక వ్యవస్థ నుంచి విముక్తి చేయలేకపోయాయి. అలంకార ప్రాయ చట్టాలుగానే మిగిలాయి.

బాలకార్మిక సమస్యలను పరిష్కరించటంలో పాలక ప్రభుత్వాల వైఫల్యాలపై తీవ్ర విమర్శలు రావటంతో, వారి సమస్యలను అధ్యయనం చేసి తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సులు చేయటానికి 1979లో గురుపాదస్వామి కమటీని ఏర్పాటు చేసింది. పేదరికం ఉన్నంత వరకు బాల కార్మిక వ్యవస్థ ఉంటుందని, న్యాయ చర్యల ద్వారా నిర్మూలించలేమని గురుపాదస్వామి కమిటీ పేర్కొంది. బాలలు బాల కార్మికులుగా మారటానికి ఏ దేశంలోనైనా సామాజిక, ఆర్థిక విధానాలు, ఆర్థిక వ్యత్యాసాలు ప్రధాన కారణం. భారత సామాజిక వ్యవస్థ ఆర్థిక వ్యత్యాసాలతో కూడుకున్నది.

# ప్రజలకు పైసా ఖర్చు లేకుండా వైద్య సేవలు

పేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నలుచెరుగులా ఆస్పత్రుల నిర్మాణం సాగుతోంది. హైదరాబాద్ నాలుగు ప్రాంతాల్లో ఆస్పత్రుల నిర్మాణంతో ఇక వైద్యానికి ఢోకా ఉండదన్న భరోసాలో ప్రభుత్వం ఉంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్యశాలల నిర్మాణం సాగుతోంది. వైద్య విధానాన్ని పటిష్టపరిచే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇప్పటికే ప్రకటించారు. గచ్చిబౌలి, ఎల్బీనగర్, సనత్‌నగర్, అల్వాల్‌లో టిమ్స్ ఆసుపత్రుల నిర్మానాలు పురోగతిలో ఉన్నాయి. పటిష్టమైన వైద్య వ్యవస్థ ఉంటేనే కరోనా లాంటి విపత్తుల నుంచి తక్కువ నష్టం బయటపడుతాం. వైద్య విధానాన్ని పటిష్టం చేసే విధానంలో మన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదని, మానవీయకోణంతో చాలా కష్టపడి.. పోరాడి.. ఆరుదశాబ్దాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కాబట్టి.. దీన్ని అన్ని రకాలుగా, అన్ని రంగాల్లో పటిష్ట పరిచేందుకు సరైన పద్ధతుల్లో ముందుకు తీసుకెళ్తున్నామని కెసిఆర్ ఇప్పటికే ప్రకటించారు. పేదరకం కారణంగా ప్రజలు వైద్యానికి దూరం కాకూడదని ప్రభుత్వం భావిస్తోంది. హెచ్‌ఎండీఏ పరిధిలో 1.64కోట్ల జనాభా ఉందని అంచనా. గాంధీ, ఉసాన్మియా కాకుండా మరో నాలుగు ఆసుపత్రులు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది.

దీంతో అన్ని రకాల వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలు ప్రజలకు అందు తాయి. అల్వాలలో మహిళల ప్రసూతి వింగ్ ఏర్పాటు చేస్తామని కూడా సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఇప్పటికే హైదరాబాద్‌లో ఆరువేల పడకల ఆక్సిజన్ సౌకర్యం కల్పించారు. 1500 వరకు ఐసీయూ బెడ్స్ ఉండేలా ఆసుప్రతుల నిర్మాణం జరుగుతుంది. క్రమంగా నిమ్స్ ఆస్పత్రి స్థాయిని కూడా పెంచుతున్నారు. విస్తరణ పనులు చేపట్టారు. ఈ ఆస్పత్రుల నిర్మాణంతో తెలంగాణలో పేదలకు మరింత చేరువలో వైద్య సేవలు ఉంటాయని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే గ్రామీణ ఆస్పత్రుల్లో పడకలు, సదుపాయాలు పెంచారు. అలాగే టెస్టులకు సంబంధించి కూడా నిధులు విడుదల చేసి సౌకర్యాలు కల్పిస్తున్నారు.





# భోగ లాలసతో మోక్షము సాధించలేము

### శివనామ స్మరణ ముక్తికి మార్గం

**జగిత్యాల ఏప్రిల్ 26 (ప్రజా మంటలు):** భోగలాలసతో మోక్షం సాధించలేముని శివనామస్మరణమే ముక్తికి మార్గం అని తిగుళ్ల విషు శర్మ అన్నారు.
స్థానిక శుభమస్తు గార్డెన్లో సోమవారం బ్రహ్మశ్రీ తిగుళ్ల విషు శర్మ చే ప్రారంభమైన శివపురాణం మూడో రోజుకు చేరింది. రోజురోజుకు శివపురాణం వినే వారి విశేష సంఖ్యలో పెరుగుతుంది .ఈ కార్యక్రమానికి వస్తున్న భక్తులకు రెండు పూటలా నిర్వాహకులు ఊటూరి అశోకు బాబు ,రమాదేవి, దంపతులు ప్రసాదం ప్యాకెట్లు అందిస్తున్నారు.బుధవారం వేద పండితులు విశు శర్మ దక్షయజ్ఞం, సతీదేవి దేహ త్యాగం ,వీరభద్ర అవతారం, దక్ష యజ్ఞ సమాప్తి, మేనా దేవి హిమవంతుల వివాహం, పార్వతి జననం ,శివుడి తపస్సు ,పార్వతీతపస్సు, పార్వతీ కళ్యాణం, ఘట్టాలను హృద యాలకు హత్తుకునే విధంగా చెప్పారు .ఈనాటి కార్యక్రమంలో ఊ టు రి నాగబాబు ,గౌరీ శంకర్, శ్రీనివాసు ,ప్రకాష్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, రాచకొండ సుధాకర్, ఆమేటి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో తెలంగాణతో పోటీ పడలేరు

### రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీసేలా బిజెపి
### గుజారాత్‌లో కూడా 24 గంటల కరెంట్ లేదు
### మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,ఏప్రిల్26,(ప్రజా మంటలు):** రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోన్న వారికి సరైన సమయంలో బుద్ధి చెబుతామని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ వ్యతిరేకులు ఆది నుంచి కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ పునర్నిర్మాణాన్ని తాము గురుతర బాధ్యతగా భావిస్తున్నామని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు. వనపర్తి మండలం అప్పాయపల్లి, అప్పాయపల్లి పరిధిలోని తండాల్లో పల్లెనిద్రలో భాగంగా ఈ ఉదయం మార్నింగ్ వాక్ లో పర్యటించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్నారు. ఆది నుంచి తెలంగాణకు అడ్డుపడి, కించపరిచే వాళ్ళు ఏ పార్టీలో ఉన్నా అదే రీతిని అవలంబిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. తెలంగాణతో పోల్చితే ఏ రాష్ట్రం కూడా మన దరిదాపున లేదన్నారు. బిఆర్ఎస్ వట్టిమాటలు, గాలి మాటలు చెప్పే పార్టీ కాదన్నారు. దేశ ప్రధానిగా ఉన్న మోదీ.. ఆయన సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా ఎక్కడా అభివృద్ధి కనిపించటం లేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ కనపడని వాళ్ళు యాత్రల పేరిట తిరుగుతున్నారని మంత్రి నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సభలు పెట్టి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. దమ్ముంటే కేంద్రంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో లెక్కలు చెప్పాలన్నారు. గుజరాత్ ఏర్పడి 63 ఏళ్లయినా కరెంట్ కష్టాలున్నాయన్నారు. తొమ్మిదేండ్లలో తెలంగాణలో 24 గంటల విద్యుత్ అందిస్తున్నాం. సంక్షేమం మీద అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతు న్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు లేవని స్పష్టం చేశారు.



ఆకర్షణీయ నినాదాలు ఇవ్వడంలో బీజేపీ ఫస్ట్ ఉంటుందని నిరంజన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ సగటు ఆర్థిక వృద్ధిరేటు 11.7 శాతంగా ఉందన్నారు. భారతదేశం సగటు ఆర్థిక వృద్ధిరేటు 6 శాతమే అని తెలిపారు. తెలంగాణ జీఎస్‌డీపీలో వ్యవసాయ రంగందే 21 శాతం అని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగంలో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందన్నారు.

ఐటీ, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణనే ముందుందన్నారు. పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మడం ద్వారా రిజర్వేషన్లు అందక నష్టపోతున్నారని తెలిపారు. బీజేపీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. ఐదు కోట్ల ఉద్యోగాల నుంచి 3 కోట్ల ఉద్యోగాలకు పడిపోయిందన్నారు. దేశంలో 45 ఏండ్లలో ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. 15 లక్షలకు పైగా కేంద్రంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మోదీ నియమించుకున్న ఆర్థికవేత్తలు తమ పదవులకు రాజీనామా చేస్తున్నారు. ఇప్పటికైనా మోదీ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, వర్సిటీల కోసం బండి సంజయ్ మాట్లాడితే బాగుంటుందని మంత్రి సూచించారు. కృష్ణా నదిలో వాటా ఇవ్వాలని యాత్ర చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏదైనా సాయం చేయాలని యాత్ర చేయాలి. రైతుబంధు, రైతుబీమా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని యాత్ర చేయాలి. బండి సంజయ్‌కు ఉన్న అవగాహన గుండు సున్నా అని నిరంజన్ రెడ్డి తెలిపారు.

# విద్యుత్ అంశంలో తెలంగాణపై మోడీ కక్ష

### అనవసర విషయాల్లో తలదూరుస్తున్న బిజెపి
### మండిపడ్డ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

**సూర్యాపేట,ఏప్రిల్26,(ప్రజా మంటలు):** విద్యుత్ అంశంలో కేంద్రం తెలంగాణా గొంతు నొక్కుతుందని, బీజేపీ సర్కార్ కుట్రలు పరాకాష్టకు చేరాయని మోడీ సర్కార్‌పై మంత్రి జగదీష్ రెడ్డి నిప్పులు చెరిగారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే మోదీ ఎత్తుగడలని వ్యాఖ్యానించారు. విద్యుత్ కొనుగోళ్లలో కేంద్రానికి, యన్.ఎల్.డి.సి / యస్ఎల్ డిసిల ప్రమేయం ఉండదన్నారు. ఉత్పత్తి దారులకు డిస్కం లేదా ట్రాన్స్‌కో, జెన్కోల మధ్య కుదిరే ఒప్పందం మాత్రమే అని తెలిపారు. సంబంధం లేకున్నా కేంద్రం తల దూరుస్తుం దని, ముమ్మాటికి ఇది కేంద్రం దాదాగిరినే అని మండిపడ్డారు. బీజేపీ పాలకుల దాదాగిరి వీధి రౌడీలను తలపిస్తుందని, కేంద్రం దిగజారుడుతనానికి ఇది నిదర్శనమన్నారు. మోదీ సొంత రాష్ట్రంతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరా చెయ్యలేకనే ఈ కుట్రలని మంత్రి అన్నారు. సూర్యాపేటలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ప్రధాని మోదీ కొత్త కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. విద్యుత్ కొనుగోళ్లలో కేంద్రానికి ఎన్ఎల్‌డీసీ, ఎస్-



ఎల్‌డీసీల ప్రమేయం ఏమాత్రం ఉండదన్నారు. అయితే ఉత్పత్తి దారులకు డిస్కం లేదా ట్రాన్స్‌కో, జెన్‌కోల మధ్య కుదిరే ఒప్పందం మాత్రమే ఉంటుందని మంత్రి గుర్తు చేశారు. ఎలాంటి సంబంధం లేకున్నా కేంద్రం తల దూరుస్తు తెలంగాణకు విద్యుత్ సరఫరా చేయొద్దని ఆదేశాలు ఇవ్వడం అంటే తెలంగాణ ప్రజల పట్ల బీజేపీ ఏ స్థాయి కక్ష పెంచుకుందో అర్థం అవుతుందన్నారు. విద్యుత్ సరఫరా దారులు, తెలంగాణకు మధ్య ఒప్పందాలు ఉన్నాయి. ఒకవేళ ఏదైనా తేడా వస్తే ఇరువర్గాలు పరిష్కరించుకుంటాయని, అయితే ఎలాంటి సంబంధం లేని కేంద్రంలోని బీజేపీ పాలకులు మధ్యలో దూరి చేసే దాదాగిరి వీధి రౌడీలను మర్పిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేంద్రం దిగజారుడు తనానికి నిదర్శనమని, లేని అధికారాలు తీసుకుని బెదిరింపులకు పాల్పడుతుందన్నారు.మోదీ సొంత రాష్ట్రంతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరా చెయ్యలేకనే ఈ కుట్రలు పన్నుతురన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. కేంద్రం కుట్రలను అమలు పరిచేందుకే విద్యుత్ సరఫరా దారులపై కేంద్రం వత్తిడి చేస్తుందని ఎంత ఖర్చు అయినా సరే విద్యుత్ సరఫరాకు ఆటంకం రానివ్వమన్నారు.

# పేపర్ లీక్‌లో కెటిఆర్‌ను బర్తరఫ్ చేయాల్సిందే

### సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశించాల్సిందే
### నిరుద్యోగులకు ఒక్కొక్కరికి లక్షా 60 వేల నిరుద్యోగ భృతి
### ఆదిలాబాద్ నిరుద్యోగ ర్యాలీలో రేవంత్ డిమాండ్

**ఆదిలాబాద్,ఏప్రిల్26(ప్రజా మంటలు):** పేపర్ లీక్ ఘటనలో కేటీఆర్ ను బర్తరఫ్ చేయడంతో పాటు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి డిమాండ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగులకు ఒక్కొక్కరికి లక్షా 60 వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలని చేశారు. ఆదిలాబాద్‌లో నిరుద్యోగ నిరసన ర్యాలీలో రేవంత్ మాట్లాడారు.

టీఎస్ పీఎస్ సీ ప్రశ్నా పత్రాలు ఇవాళ బజార్లో అమ్ముకునే పరిస్థితి వచ్చిందంటే.. టీఎస్ పీఎస్ సీ బోర్డుపై నమ్మకం పోయిందన్నారు. తెలంగాణకు పట్టిన కొరివి దయ్యం కేసీఆర్ అని.. రాష్ట్ర పొలిమేరల వరకు తరిమి కొట్టాలని రేవంత్ పిలుపునిచ్చారు. రాష్ట్రం వచ్చినప్పుడు లక్షా 7 వేల ఉద్యోగాలు ఖాళీలు ఉంటే.. ఇప్పుడు 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయ న్నారు. కేసీఆర్ కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి కానీ.. కష్టపడి చదివిన పేద విద్యార్థులకు ఉద్యోగాలు రాలేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం బాగుపడ్డది తప్ప..ప్రజలు బాగుపడలేదన్నారు.
ఆదిలాబాద్‌కు జోగు రామన్న చేసిందేమి లేదని.. కేసీఆర్ ఫామ్ హౌజ్‌కు వెళ్లి పడుకుండని విమర్శించారు. జోకుడుతోనే జోగురామన్న మంత్రి ఆయన కొడుకు మున్సిపల్ చైర్మన్ అయ్యిండని ఆరోపించారు. రాజయ్య తరహాలోనే జోగురామన్నను బర్తరఫ్ చేయాలన్నారు. కొత్త సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని.. ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుంటుందని హామీ ఇచ్చారు.





ప్రశ్నాపత్రాలు అమ్ముకున్న బండి సంజయ్ ఒక్క రోజులోనే జైలు నుంచి బయటకు ఎలా వచ్చారని రేవంత్ ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. ముస్లీం రిజర్వేషన్లను రద్దు చేస్తానన్న అమిత్ షా వ్యాఖ్యలపై ఓవైసీ అసదుద్దీన్ ఓవైసీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఆదిలాబాద్ లో 10 స్థానాలు గెలిపిస్తే..రాష్ట్రంలో 90 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీమంత్రి షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సూడాన్‌లో చిక్కుకున్న వారి గురించి ఆరా

### తెలంగాణ భవన్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు

**న్యూఢిల్లీ,ఏప్రిల్26,(ప్రజా మంటలు):** సూడాన్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఆపరేషన్ కావేరీలో భాగంగా భారత్‌కు తిరిగి వస్తున్న వారిలో తెలంగాణ ప్రజలు ఉంటే వారికి సహాయం అందించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. సూడాన్‌లో చిక్కుకున్న తెలంగాణ వారి




వివరాల కోసం విదేశాంగ శాఖతో సమన్వయం చేసుకుంటున్నామని ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. సూడాన్ చిక్కుకున్న భారతీయులు జెడ్డా నుంచి ఢిల్లీ, ముంబైకి ప్రత్యేక విమానాల్లో తిరిగి వస్తున్నారని చెప్పారు. బుధవారం భారత్‌కు చేరుకోనున్న వారిలో నలుగురు తెలంగాణకు చెందినవారు ఉన్నట్లు సమాచారం అందిందని వెల్లడించారు. ఢిల్లీ వచ్చే వారికి తెలంగాణ భవన్‌లో భోజనం, వసతి కల్పిస్తామన్నారు. ఇక్కడినుంచి హైదరాబాద్‌కు పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఉక్రెయిన్ నుంచి వచ్చిన వారిని ఏవిధంగా రాష్ట్రానికి తరలించామో అదే తరహాలో ఢిల్లీలో ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

# పోడు సమస్యలపై కెసిఆర్‌కు చిత్తశుద్ది ఏదీ

**ములుగు,ఏప్రిల్26,(ప్రజా మంటలు):** పోడు భూముల సమస్య పరిష్కరించడంలో సీఎం కేసీఆర్‌కు చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క విమర్శించారు. ఇదిగో అదిగో అంటూ ఊరిస్తున్నారని మండిపడ్డారు. చిత్తశుద్ధి



ఉంటే వెంటనే జాబితా ప్రకటించాలన్నారు. రైతుల పేర్లు, భూమలు వివరాలను వెల్లడించా లన్నారు. పట్టాలు ఇవ్వక పోగా ఉన్న వాటికి లాక్కున్నారన్నారు. రైతులు కోటీశ్వరులు అయితే ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటారని ప్రశ్నించారు. రైతులను ఆదుకోని పాలన కేసీఆర్‌దని వ్యాఖ్యానించారు.

# దేశంలో శాంతికి విఘాతం కలిగిస్తున్న బిజెపి

### అభివృద్ధిని ఊరూరా చాటాలన్న మంత్రి వేముల

**నిజామాబాద్,ఏప్రిల్26,(ప్రజా మంటలు):** దేశంలో మతం, కులం పేరిట కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారంటూ బిజెపిపై మంత్రి వేముల ప్రశాంత రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. బిజెపితో అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నదన్నారు. కొందరు మతం మీద, కొందరు కులంపేరు మీద చిల్లరమల్లర



రాజకీయాలు కోసం ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశం అన్ని మతాలను, అన్నీ కులాలను సమాంతరంగా ఆదరించే గొప్ప సంస్కృతి మనదన్నారు. దేశంలో ఎన్నో పెద్ద రాష్ట్రాలున్నాయి. మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, గుజరాత్‌లు ఎప్పటి నుంచో రాష్ట్రాలుగా ఉన్నాయ్. వాటన్నింటిని అదిగమించి రాష్ట్ర తలసరి ఆదాయంలో మనం దాటిపోయాం అన్నారు. సంపద సృష్టిస్తూ పేదలకు పంచుతున్నాం. గతంలో ఎటువంటి కరెంటు గోసలుండెనో తెలుసు. ఈ రోజు బ్రహ్మాండంగా 24 గంటలు కరెంటు అన్నిరంగాలకు ఇచ్చుకుంటున్నా మంటే అది కెసిఆర్ ఘనత అని అన్నారు. ధ్యానం పండించడంలో నెంబర్ వన్ స్థాయికి ఎదుగుతున్నాం అంటే సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే అన్నారు. ప్రభుత్వం వైద్యం, విద్యపై దృష్టి సారిస్తుంది. బిఆర్ఎస్‌కు తిరుగులేదని..మీరిచ్చే దీవెన, మీరిచ్చే ఆశీస్సులు.. బలమే మళ్లీ కెసిఆర్ గెలవబోతున్నారని అన్నారు. దేశానికే తలమానికంగా ఉండేలా రాష్ట్రం తయారు అయ్యిందన్నారు. టిఆర్ఎస్ శ్రేణులు పార్టీ విజయాలను ముందుకు తీసుకుని వెళ్లాలని అన్నారు. కెసిఆర్ ప్రజా సంక్షేమంపై చర్చ చేయాలన్నారు.

# పాస్‌పోర్టులకు పెరిగిన డిమాండ్

### అందుబాటులోకి స్పెషల్ స్లాట్లు

**హైదరాబాద్,ఏప్రిల్26(ప్రజా మంటలు):** కరోనా తర్వాత పాస్ట్ పోర్ట్ లకు మళ్లీ డిమాండ్ భారీగా పెరిగింది. దాదాపు మూడేళ్ల పాటు విదేశాలకు రాకపోకుల నిలిపివేయడంతో ఇంట్లోనే కూర్చున్న జనాలు.. మళ్లీ విదేశీ బాట పట్టేందుకు రెడీ అవుతున్నారు. దీంతో స్టడీ, జాబ్, టూరిస్టు వీసాలకు డిమాండ్ బాగా పెరిగిపోయింది. కరోనా తర్వాత పాస్ పోర్ట్ దరకాస్తు చేసుకుంటే కేవలం రెండు మూడు రోజుల్లోనే స్లాట్ దొరికేది. కానీ, ప్రస్తుతం.. ఒక స్లాట్ బుక్ కావడానికి 30 నుంచి 40 రోజుల టైం పడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని పాస్ పోర్ట్ సేవా కేంద్రం ప్రత్యేక డ్రైవ్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. దీనివల్ల ఆఫీసుల చుట్టు తిరిగేవాళ్ల టైం సేఫ్ అవ్వడమే కాకుండా.. రద్దీ తగ్గడం, పాస్ పోర్ట్ పని తొందరగా జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ఏప్రిల్ 29 నుంచి ప్రతీ శనివారం పాస్ పోర్ట్ సేవా కేంద్రాలు తెరిచి ఉంటాయి. రాష్ట్ర వ్యాప్తంగా వాటి ద్వారా 3,056 కొత్త స్లాట్లను విడుదల చేస్తారు. ఈ డ్రైవ్ వల్ల కొత్త వారితో పాటు.. ఎక్కువ రోజుల గ్యాప్ తో స్లాట్ బుక్ చేసుకున్నవాళ్లు రీ షెడ్యూల్ చేసుకోవచ్చు.

పాస్ పోర్ట్ డ్రైవ్ లో కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున.. హైదరాబాద్ సిటీలో బేంగంపేట్, అమీర్ పేట్, టోలీచౌకీ ప్రాంతాల్లో కొత్త కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. దరఖాస్తు చేసుకునేవాళ్లు ఏప్రిల్ 27, గురువారం సాయంత్రం 4 గంటల నుండి పాస్‌పోర్ట్ సేవా వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా అపాయింట్మెంట్ కోసం నమోదు చేసుకోవచ్చు.

# సనత్ నగర్‌లో బీ.ఆర్.ఎస్. కు దెబ్బ

**టీడీపీలో చేరిన కూన వెంకటేశ్ గౌడ్**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు**

**సికింద్రాబాద్ ఏప్రిల్ 26 ( ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు కూన వెంకటేష్ గౌడ్ బీ.ఆర్.ఎస్. కు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయన రాజీనామాతో సనత్ నగర్ బీ.ఆర్.ఎస్. పార్టీకి దెబ్బ అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ



లో జరిగిన ఒక కార్యక్రమంలో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూన వెంకటేష్ గౌడ్ మెడలో పార్టీ కండువా వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. కూన వెంకటేష్ తో పాటు ఆయన కుమారులు కూన శ్రావణ్ కుమార్ గౌడ్, కూన గౌరీశంకర్ గౌడ్, మరికొందరు సనత్ నగర్ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈసందర్భంగా కూన వెంకటేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ...బీ.ఆర్.ఎస్ లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని, పనిచేసే నాయకులకు , కార్యకర్తలకు గుర్తింపు లేదన్నారు. అందుకే బీ.ఆర్.ఎస్ కు రాజీనామా చేసి, టీడీపీలో చేరామన్నారు. చంద్రబాబు నాయుడు సారధ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ రామరాజ్యం త్వరలో రానుందన్నారు. ఈసందర్భంగా పలువురు కూన వెంకటేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# డయల్ యువర్ సర్పంచ్

**సమస్య మీది పరిష్కారం నాది**

**మల్యాల సర్పంచ్: మిట్టపల్లి సుదర్శన్**

**వినూత్నంగా నిర్వహిస్తున్న సర్పంచ్**

**మల్యాల ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** మల్యాల మండలం కేంద్రంలో గల మల్యాల మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ డయల్ యువర్ సర్పంచ్ కార్యక్రమాన్ని సాధారణ సమావేశం లో ప్రవేశపెట్టడం జరిగింది ఈ



కార్యక్రమం గ్రామ ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని వారి కష్టాలు నేరుగా చెప్పుకోవచ్చని ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఎవరికి అయినా సమస్యలు ఉన్నాగాని మా నెంబర్ కు (08724271555 ) ప్రతి నెల ఒక రోజు సమావేశం ఉంటుంది కావున నాకు నేరుగా డయల్ చేసి 'సమస్య మీది పరిష్కారం నాది' అని సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ మిట్టపల్లి విమల సుదర్శన్ మరియు ఉపసర్పంచ్ పోతురాజు శ్రీనివాస్, ఈవో గుండేటి రవీందర్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి ఈశ్వర్‌ను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

**బాధితుడిని పరామర్శిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్**

**రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు**

**గొల్లపల్లి ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం శంకర్రావుపేట గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి గౌడ సంఘం ఆధ్వర్యంలో పట్నాల కార్యక్రమంలో భాగంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆలయాన్ని బుధవారం సందర్శించారు ఈ సందర్భంగా మంత్రికి స్థానిక ఎంపీటీసీ గోలి లక్ష్మీగంగారెడ్డి గౌడ సంఘం నాయకులు గ్రామస్తులు పూర్ణకుంభాభిషేకంతో ఘన స్వాగతం పలికారు



ఆలయం లోకి సాదరంగా ఆహ్వానించారు గర్భగుడిలోని రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు మంత్రిని గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు అనంతరం జీపి కార్యాలయంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సుద్దాల గంగయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా మంత్రి పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జలంధర్, వైస్ఎంపీపీ సత్తయ్య, ఎంపిటిసి గోలి లక్ష్మీ గంగారెడ్డి గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం గంగాధర్, నాయకుల గడ్డం హన్మంత రెడ్డి, గాజుల రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన యు.పి.ఎస్. వార్షికోత్సవ వేడుకలు అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు





**జగిత్యాల ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని "శాతవాహన యు.పి.ఎస్." స్కూల్ వార్షికోత్సవ వేడుకలు కల్చరల్ ఫెస్ట్ 2కే23 పేరున నిర్వహించారు. ఈ ప్రదర్శనల్లో విద్యార్థులు చేసిన వివిధ రకాల జానపద నృత్యాలు, శివతాండవం, కిడ్స్ పర్ఫామెన్స్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి. గంగాధర్, పాఠశాల డైరెక్టర్లు రజని, వనమాల గంగాధర్, ఉపాధ్యాయ బృందం అరుణ, లిఖిత, లక్ష్మీప్రసన్న, పద్మ, తరుణి, లహరి, శ్వేత, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.








# వైభవంగా శంకరాచార్య, రామానుజ జయంతి ఉత్సవాలు

**కోరట్ల ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** కోరట్ల పట్టములో బ్రాహ్మణ ఆర్థిక సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో శంకరాచార్య, రామానుజ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 6-00గంటలకు పుణ్యహవాచనం, కళష స్థాపన పాలెపు రామకృష్ణ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను







ప్రారంభించారు తర్వాత శంకరాచార్య, రామానుజ విగ్రహాలకు మహాన్యాసాపూర్వక రుద్రాభిషేకం బ్రాహ్మణసంఘ సభ్యులు నిర్వహించారు. సాయంత్రం సత్య అభయాంజనేయ దేవాలయంలో సంఘ గౌరవ అధ్యక్షులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, అధ్యక్షులు సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్య జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళా బ్రాహ్మణ సంఘ సభ్యులు లలితా సహస్ర నామాలతో పుష్పార్చన చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు మర్రి పెల్లి రంగాచారీ, సంపత్ కుమార్ లు శంకరా చార్య, రామానుజుల వైశిష్ట్యాని వివరిస్తూ వీరిద్దరూ అద్వైత, విశిష్ట అద్వైతవాన్ని వివరించారని మానవులంతా ఒక్కటేనాని ధర్మఆచరణలో భాగంగా శివ పంచాక్షారి, నారాయణ అస్టాక్షర మంత్రాన్ని లోకానికి తెలియజేశారణి ఉద్ఘ టించారు. ఈ కార్యక్రమం లో సంఘ సభ్యులు భాను మూర్తి, స్వరాజ్, దివాకర్, ఫనీంద్ర శర్మ, అరుణ్ శర్మ, ప్రదీప్ శర్మ కిరణ్ శర్మ,రాంచెంద్రం మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులు నత్తి రాము, లక్ష్మన్‌లను ప్రభుత్వం ఆదుకోవాలి

**మల్లాపూర్ ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** రాఘవపేటలో అకాల వర్షానికి ధాన్యం కొట్టుకుపోయి నష్టపోయిన రైతులు నత్తి రాము, లక్ష్మన్ లను ప్రభుత్వం ఆదుకోవాలి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామానికి చెందిన నత్తి రాము,నత్తి లక్ష్మన్ అనే రైతుల యొక్క వరి ధాన్యాన్ని తొమ్మిది రోజుల క్రితం కల్లానికి తీసుకురావడం జరిగింది.. కళ్ళానికి వడ్లు తీసుకువచ్చి తొమ్మిది రోజులు అవుతున్న ప్రభుత్వం అసమర్థ వల్ల త్వరిత గతిన కొనుగోళ్లు చేపట్టక పోవడంతో అకాల వర్షాలకు కళ్ళం నుంచి వరి ధాన్యం 80 నుంచి 90 క్వింటాల్ల వరకు వరద ధాటికి కొట్టుకుపోవడం జరిగింది.ఎంతో కష్ట పడి ఎంతో శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు పడుతున్న పాట్లను చూసి ప్రభుత్వం దీనికి బాధ్యత తీసుకో ని యుద్ధ ప్రాతిపదికన నష్టపోయిన రైతులను ఆమోదయోగ్యమైన రీతిలో నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని జువ్వాడి కృష్ణా రావు డిమాండ్ చేయడం జరిగింది. అదే విధంగా అకాల వర్షాల వల్ల నష్ట పోయినా నువ్వు రైతులకు ఎకరాకు ఇరవై వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి ఎటువంటి సాకులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు త్వరిత గతిన చేపట్టాలని ప్రభుత్వాన్ని జువ్వాడి కృష్ణా రావు డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో తోట సంతోష్, ఎద్దులాపురం రమేష్, నత్తి శేఖర్, కొక్కు హరీష్, అడుప రమేష్, ఆకుల నడిపి రెడ్డి ఇప్ప లచ్చన్న, కెలేటి రమేష్, ముహమ్మద్ నసీర్, మరియు రైతులు పాల్గొన్నారు.

# బీజెపి హటావో.... దేశ్ కి బచావో....

- **సీపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

**గొల్లపల్లి ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న పీఎం నరేంద్ర మోది సారథ్యంలోని బీజెపి ప్రభుత్వాన్ని రాబోవు కాలంలో గద్దే దించి దేశాన్ని రక్షించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జాతీయ సమితి ఇచ్చిన పిలుపుమేరకు బిజెపి హటావో.. దేశ్ కి బచావో.. అనే నీనాదం పై 11 వ రోజు పల్లె పల్లెకు సీపీఐ ప్రజల వద్దకు సిపిఐ జన చైతన్య యాత్ర జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి బుధవారం చేరింది ఈ సందర్భంగా కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు. కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని, ప్రజా సంక్షేమం దేశ అభివృద్ధి కంటే ఆదానికి అధిక ప్రాధాన్యతనిస్తూ దేశ సంపదను దోచిపెడుతుందని ఆరోపించారు. కేంద్ర నిత్యావసర వస్తువులు పెట్రోల్, డీజిల్ ధరలను అమాంతం పెంచేసి సామాన్యుల నడ్డి విరిచింది అని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న బిజెపి సర్కార్ కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. అంతకు ముందు గొల్లపెల్లి నల్లగుట్ట వద్ద ప్రజా చైతన్య యాత్రకు డప్పు




చప్పులతో ఘనస్వాగతం పలికారు. అనంతరం నల్లగుట్ట నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, సిద్దిపేట కార్యదర్శి మంద పవన్ ,రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, శ్రీగడ దేవదాసు, నాయకులు కోరుకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

**కోరుట్ల ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** నూతనంగా ఎన్నికైన కోరుట్ల బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే



కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా అధ్యక్షుడు బద్ది నర్సయ్య, ఉపాధ్యక్షుడు కొంపల్లి సురేష్ ,ప్రధాన కార్యదర్శి బైరి విజయ కుమార్, కోశాధికారి చిలివేరి రాజశేఖర్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎండి. ఇజాస్, సంగ విజయ్, సాయి, వనతడుపుల అరుణ్ తోపాటు కార్యవర్గాన్ని సన్మానించారు.. కోరుట్ల కోర్టు నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేపిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, యువజన నాయకులు జాల వినోద్ పాల్గొన్నారు.

# వర్ష కొండ గ్రామంలో కంటి వెలుగు కేంద్రం ప్రారంభం

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** కంటి వెలుగు కేంద్రాలను ప్రారంభించిన ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ దొంతుల శ్యామల, ఉప





సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, ఎంపీటీసీ పొనుకంటి చిన్న వెంకటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కుందారపు మహేశ్వర్, ఎంపీడీవో కంఠం ప్రభు, చైర్మన్ బద్దం గోపి, మండల కో ఆప్షన్ సభ్యులు ఏలేటి చిన్నారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు దోమకొండ చిన్న రాజన్న, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తోకల శేఖర్, నాయకులు జాజాల జగన్ రావు, దొంతుల తుకారం, జెడి సుమన్, సురేష్ రెడ్డి, ప్రేమ్ కుమార్, చిన్న నరసయ్య, డాక్టర్లు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 26 ( ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలం గోధుర్ గ్రామంలో అకాల వర్షాల కారణంగా వరదల్లో కొట్టుకుపోయిన ఇసుక తిట్టేలాగా పెట్టిన వరి ధాన్యం ను పరిశీలించి, అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, మండల అధ్యక్షులు బట్టు జకరయ్య, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లేందుల శ్రీనివాస్, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి, మాజీ జడ్పి చైర్ పర్సన్ తులా ఉమ, ఇబ్రహీంపట్నం మాజి జడ్పిటిసి జెన్ సునీత వెంకట్,



నిజామాబాదు పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ గుంటుక సదాశివ్, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుకెందర్ గౌడ్, జిల్లా నాయకులు డాక్టర్ యాదగిరి, ఇబ్రహీంపట్నం మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్, కార్యదర్శి గుండేటి సతీష్, బీజేవైఎం మండల అధ్యక్షులు బోడ నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పుస్తెమ్ మహేందర్, రైతులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేలు ఇవ్వాలి

**లింగాల ఘనపురం ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలగణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనార్దన్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు వెంటనే సర్వే చేసి యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం




చెల్లించాలని, రైతు ఆరుగాలం కష్టపడ్డ రైతులకు నష్టపరిహారం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొటికె యాదగిరి, పెరబోయిన వీరస్వామి, బర్ల అంజయ్య, కొమరయ్య, రవి, రాంనర్సయ్య, ఎం. శ్రీను, గోరిగే సోమయ్య, పి. వెంకన్న, టీ. పరశురాములు, వెంకట్రామిరెడ్డి, వల్లాల నరేందర్ పాల్గొన్నారు.

**గోరిగే గట్టయ్యకు నివాళులు:**

చనిపోయిన హామాలి గోరిగే గట్టయ్య భౌతికకాయంపై జనార్దన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల వినతిపై సానుకూలంగా స్పందించిన జెడ్పీచైర్ పర్సన్ దావ వసంత సురేష్.

**జగిత్యాల ఏప్రిల్ 26 (ప్రజా మంటలు) :**జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల ప్రొబిషన్ పీరియడ్ పూర్తి అయిన సంధర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులైజ్ చేయాలని కోరుతూ జిల్లాలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బుధవారం జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ కు వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా జెడ్పీ చైర్





పర్సన్ మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ మీకు న్యాయం తప్పకుండా చేస్తారు. కావున మీరు తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోకండి అని చెప్పారు. ఇన్ని సంవత్సరాలు వేచి ఉన్నారు. ఇంకా కాస్త ఓర్పుతో ఉంటే అన్ని సమస్యలు తిరిపోతాయని చెప్పారు. అలాగే మీ యొక్క సమస్యలను సీఎం కెసిఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జెపిఎస్ సంఘం అధ్యక్షులు కొమురయ్య, జనరల్ సెక్రటరీ సంతోష్ మరియు కార్యదర్శులు రాజ్ రెడ్డి, శ్రీనివాస్ వివిధ మండలాల కార్యదర్శులు, సంఘ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు నైపుణ్యతతో ముందుకు వెళ్లాలి

**జగిత్యాల ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** చిన్నారులు మొదటి దశ నుండి మంచి చదువు, సాంస్కృతిక రంగాలలో నైపుణ్యతతో ముందుకు వెళ్లాలి అని ఐసిడిఎస్ సూపర్ వైజర్ శైలజ అన్నారు. బుదవారం సారంగాపూర్ మండలంలోని నాగునూర్ గ్రామంలోనీ అంగన్వాడి స్కూల్లో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య గ్రామ సర్పంచ్ గంగు, సూపర్ వైజర్ శైలజ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పిల్లలు ప్రాథమిక విద్యకై తల్లి తండ్రులు అంగన్వాడీ స్కూలు కి తప్పకుండా పంపించాలి అని కోరారు. చిన్నారులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య



పరీక్షలు, ఎత్తు బరువులు చూస్తూ వారికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తూ ఆట పాట లతో ప్రాథమిక విద్య ను అందిస్తూ న్నా అంగన్వాడి టీచర్స్ , ఆయాలు చేస్తున్న కృషి చాలా గొప్పది అని అభివర్ణించారు. చదువు యొక్క ప్రాముఖ్యత ,పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులు ఆటపాటలకు చక్కని సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్వాడి స్కూల్ కి వెళ్ళిన పిల్లలు ఆరోగ్యం తో చాలా చురుకుగా ఉంటారని చిన్ననాటి నుండి విద్యాబుద్ధులు నేర్చుకున్న పిల్లలు చెడు వ్యసనాలకు బారిన పడక సమాజంలో గొప్ప పేరు తెచ్చుకుంటారని అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి స్కూల్ టీచర్ లు జమున, సుమిత ఆయాలు, తల్లిదండ్రులు, కిషోర్ బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభ

### వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**జనగామ ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో పూసల్ భవన్ ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ ఈ తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది బీసీ,



ఎస్సీ, ఎస్టీల రాజ్యస్థాపనకై డాక్టర్ విశారదన్ మహారాజ్ 10 వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర మార్చి 15, 2022న కల్వకుర్తి నుండి పాదయాత్ర మొదలుపెట్టి ఈ తెలంగాణలో 33 జిల్లాలు 300 మండలాలు 3000 గ్రామాలు 412రోజులు 10 వేలు ముగించుకొని ఈ నెల 30వ తారీకు ఆదివారం నాడు పాదయాత్ర ముగిస్తుంది. ఈ కార్యక్రమ పురస్కరించుకొని సరూర్నగర్ ఇండోర్ స్టేడియం ఓపెన్ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. తెలంగాణలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిరంజీవి మహారాజ్, ఉపాధ్యక్షులు కమల్ మహారాజ్, ప్రవీణ్ మహారాజ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మహారాజ్, రఘునాథపల్లి మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మహారాజ్, బచ్చన్నపేట మండల అధ్యక్షులు కిష్టయ్య మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 9న చేపమందు పంపిణీ

- ఈసారి 8 లక్షల మంది వచ్చే అవకాశం
- విదేశాల నుంచి కూడ అస్తమా బాధితుల రాక
- 1845 నుంచి చేప ప్రసాదం పంపిణీ
- బత్తిన అమర్ నాథ్ గౌడ్



**సికింద్రాబాద్ ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** ప్రతి ఏటా మృగశిర కార్తె సందర్భంగా చేప మందును పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఈసారి జూన్ 9న నిర్వహించనున్నట్లు బత్తిన అమర్నాథ్ గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన కవాడిగూడలో మాట్లాడుతూ..1845 నుంచి తమ వంశ పూర్వీకులు ఆస్తమా బాధితులకు చేప ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వివిద రాష్ట్రాల నుంచే కాకుండా అమెరికా, ఆస్ట్రేలియా, నైజీరియా తదితర దేశాల నుంచి ఆస్తమా బాధితులు చేపమందు కోసం హైదరాబాద్ కు వస్తుంటారని చెప్పారు. తమ నాన్న బత్తిన హరినాథ్ గౌడ్ వయస్సు రిత్యా ఇంటి వద్దే ఉంటున్నారని, ఇప్పుడు తమ ఉమ్మడి కుటుంబంలోని సోదరులంతా కలసి చేపప్రసాదం పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

**ఈసారి 8 లక్షల మంది దాకా వచ్చే అవకాశం:**

**బత్తిన అమర్నాథ్ గౌడ్**

కరోనా పాండమిక్ కారణంగా గత మూడేండ్లుగా చేపమందును పంపిణీ చేయడం లేదు. దాంతో ఈసారి ఏడు నుంచి 8 లక్షల మంది వచ్చే అవకాశం ఉంది. 3 ఏండ్లుగా చేపమందు కోసం ఎదురుచూస్తున్న చాలా మంది ఈ విషయమై ఫోన్లు కూడ చేస్తున్నారు. ఈ సారి ప్రభుత్వ అనుమతితో నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేపమందును జూన్ 9న ఉదయం 8 నుంచి 10న ఉదయం 8 వరకు 24 గంటల పాటు నిరంతరాయంగా చేపప్రసాదం పంపిణీ ఉంటుంది. ఇందుకు గాను తగిన ఏర్పాట్లను చేయాలని తాము ఇప్పటికే ప్రభుత్వానికి , ఎగ్జిబిషన్ సొసైటీకి లేఖలు రాశాం . జూన్ 8,9, 10 మూడు రోజులు ఎగ్జిబిషన్ గ్రౌండ్ ను తమకు అప్పగించాలని కోరాం. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, తలసాని లతో సంప్రదింపులు జరుపుతున్నాం. పోలీస్, ఎలక్ట్రిసిటీ, వాటర్, మీడియా సహకారంతో చేపప్రసాదం పంపిణీ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నాం.

# అకాల వర్షం చేతికొచ్చిన పంట నేలపాలు

- నేలకొరిగిన వరి పంట అన్నదాత ఆగమాగం

**హుజురాబాద్ ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామంలో పంట చేతికొచ్చే సమయంలో ఈదురు గాలులు, వడగళ్లతో కూడిన వర్షం పడటంతో అన్నదాతకు తీరని నష్టం వాటిల్లింది. దీంతో ఆరుగాలం కష్టపడ్డ రైతుకు కన్నీళ్లే మిగిలాయి. దుక్కి దున్ని మొదలు.. పంట చేతికి వచ్చే దాక చంటిబిడ్డలా కాపాడుకున్న పంట వర్షానికి పాడైపోవడంతో రైతులు రోదిస్తున్నారు. అకాలవర్షం ధాటికి భారీ నష్టం వాటిల్లింది. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల ఫలితంగా ఉరుములు, మెరుపులతో కూడినా గాలివానతో వ్యవసాయ పంటలు నేలకొరిగాయి.వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. అకాల వర్షానికి హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన మ్యాకల దేవేందర్ రెడ్డి 10 ఎకరాలు వరి పంట చేతికి వచ్చే సమయంలో నేలకొరిగింది లబోదిబోమంటున్నారు. ఎకరాకు దాదాపు రూ.65 వేలు నష్టం వాటిల్లుతుందని రైతు దేవేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా జరగడంతో రైతు తమకు జరిగిన నష్టాన్ని ఎలా తీర్చు కోవాలో అర్థం కావడం లేదని అన్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. చేతికొచ్చిన పంట నేలపాలు ఆరుగాలం కష్టపడి పండించుకున్న చేతికి అంది వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యంతో వరి పంట మొత్తం నేలకొరిగాయి. తీవ్ర నష్టం ఏర్పడింది. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. త్వరలో కోత కోయాల్సి ఉంది. పంట చేతికొస్తే తమ కష్టాలు తీరుతాయని అనుకుంటే మరింత



ఎక్కువయ్యాయి. తమను ప్రభుత్వమే ఆదుకోవాలి. సింగాపూర్ గ్రామానికి చెందిన దేవేందర్ రెడ్డి అనే రైతు ఆవేద వ్యక్తం చేశారు.

## తెలంగాణ భరోసా బీఎస్పీ బహిరంగ సభ సన్నాహక సమావేశం

**జగిత్యాల ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** హైదరాబాదులో జరగబోయే "తెలంగాణ భరోసా భారీ బహిరంగ సభకు "జాతీయ బహుజన్ సమాజ్ పార్టీ ఐరన్ లేడీ కుమారి మాయావతి మే 7 వ తేదీన ముఖ్యఅతిథిగా వస్తున్న సందర్భంగా జన సమీకరణ కోసం జగిత్యాల జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఇన్చార్జిలు మద్దెల నారాయణ మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని తన కుటుం కుటుంబం కోసం వాడుకుంటున్నాడే తప్ప పేద దళిత బడుగు బలహీన వర్గాలను నిరుద్యోగ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ దళితులకు రైతులకు ఎలాంటి న్యాయం చేయలేక పోయరాని అన్నారు. కోట్ల రూపాయలు పక్క రాష్ట్రాలకు పంచి పెడుతున్నాడు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని మాత్రం దివాళి తీస్తున్నాడు. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్న టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలు జరిగిన పట్టించుకున్న పాపన పోలేదని అన్నారు. అదేవిధంగా జిల్లా ఇన్చార్జి చిర్ర శంకర్ మాట్లాడుతూ.... అకాల వర్షం వల్ల రైతులకు కోలుకొని దెబ్బ తగిలింది ఉరుము లు మెరుపులతో కూడిన వర్షం పిడుగులతో పశువులు రైతులు పంట నష్టం జరిగింది వెంటనే జరిగిన నష్టాన్ని జిల్లా అధికారులచే పరిశీలించి ఎకరాకు 20,000 వేలు వచ్చే విధంగా చనిపోయిన రైతులకు ఒక్కరికి 10 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు బలిదానం చేసిన తెలంగాణ రాష్ట్రాన్ని నీళ్లు నిధులు నియామకాలు అంటూ ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతు రుణమాఫీ మూడు ఎకరాల భూమి నిరుద్యోగులకు ఉద్యోగా లు ఒంటరి మహిళ డబల్ బెడ్ రూమ్ దళిత బంధు



అంటూ ఇటు దళితుల్ని అటు రైతులని మరియు విద్యార్థులని మోసం చేశారన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జులు నక్క విజయ్ కుమార్, నక్క గంగాధర్, గుడిసెల ప్రవీణ్ కుమార్, మహిళా నాయకురాలు లీలా గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్, బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ కుమార్, పాల్గొన్నారు.

# నిరాధార ఆరోపణలు చేసిన ఎడిటర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**మెట్ పల్లి ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంథని ఎమ్మెల్యే కర్ణాటక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దుదిల్ల శ్రీధర్ బాబు గత పాతికేళ్లుగా ప్రజా జీవితంలో ఉన్నారని ఆయన తండ్రి కీర్తిశేషులు దుదిల్ల శ్రీపాదరావు సుదీర్ఘకాలంగా పార్టీకి సేవలు చేసి ప్రాణ త్యాగం చేశారని, ఆయన వారసుడిగా మచ్చలేని నాయకుడిగా కొనసాగుతున్న శ్రీధర్ బాబు పై ఆయన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా ఒక వార్త పత్రిక నిరాధార ఆరోపణలు చేస్తూ కథనం రాసిందని దీనిని తీవ్రంగా ఖండిస్తూ.. అట్టి పత్రిక ఎడిటర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు అడ్వకేట్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ డిమాండ్ చేశారు. ఈరోజు మెట్ పల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న కొందరు కోవర్టులు పార్టీలో కొనసాగుతూనే పార్టీ సిద్ధాంతానికి విరుద్ధంగా కర్ణాటక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీధర్ బాబు పై సమర్థులను కాదని అసమర్థులకు టికెట్లు అమ్ముకున్నాడన్న ఆరోపణలపై తీవ్రంగా మండిపడ్డారు. మే 10న జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అందులో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం ఏరియాల వారీగా ఇన్చార్జిలను నియమించి పగడ్బందీగా గెలిచే అభ్యర్థులను ఎంపిక చేసిందని స్పష్టం చేశారు. కానీ కొందరు దళారులు బిజెపితో చీకటి ఒప్పందం చేసుకొని కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూనే పత్రికలలో అసత్య ప్రచారాలకు పాల్పడుతూ పార్టీకి తీవ్రంగా నష్టం చేస్తున్నారని, దీనిని తాము ఎంత మాత్రం సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కిషన్ సెల్ అధ్యక్షుడు వాకిటి సత్యం రెడ్డి, సీనియర్ నాయకులు కౌన్సిలర్ ఎండి షాకీర్, రైతు సంఘం నాయకులు అల్లూరి లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ జిల్లా విభాగం చైర్మన్ కాజా అజీమ్, టిపిసిసి ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి పల్లికొండ ప్రవీణ్, టిపిసిసి ఫిషరీస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కంటి హరికుమార్, కౌన్సిలర్ పట్నం శేఖర్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు అంబటి హనుమాన్లు, నాయకులు ఎండి రజాక్, బర్ల వంశీ, పెంట ప్రణయ్, షేర్ భరత్, భాశెట్టి హరీష్, షరీఫ్, ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణా అంబేడ్కర్ సీఎం కెసిఆర్

### సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**జగిత్యాల ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,జిల్లా రైతుబంధు అద్యక్షులు చీటీ వెంకట్ రావు జిల్లా పరిషత్ సభ్యులు మండల పరిషత్ అధ్యక్షులు జిల్లా స్థాయి అధికారులు తదితరులు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు జిల్లా అధికారులు సమాధానాలు తెలియజేశారు. అధికారులు ప్రోటోకాల్ పాటించి ప్రజాప్రతినిధులతో









సమన్వయం చేసుకుంటూ జగిత్యాల జిల్లాను ప్రగతి పథంలో ఉంచాలని అన్నారు. అనంతరం జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ.... భారత దేశంలోని మహిళల అభ్యున్నతి కొరకు మరియు మహిళా సాధికారత సాధించుటకు గాను దేశవ్యాప్తంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా పార్లమెంట్ లో మహిళా బిల్ ను ప్రవేశపెట్టాలని మార్చి10వ తేది,2023 రోజున పెద్ద ఎత్తున దేశ రాజధాని డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గౌరవ ఎం.ఎల్.సి. కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో 29 రాష్ట్రాల మహిళలతో నిరాహారదీక్ష చేపట్టినందున మహిళల అభ్యున్నతి పట్ల వారు చేస్తున్న కృషి మరియు అంకిత భావానికి జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ పక్షాన కవితక్క కు మద్దతుగా మహిళల ప్రజా ప్రతి నిధులు అందరూ ఏకగ్రీవంగా జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశము నందు పిఎం నరేంద్ర మోడీ పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలని తీర్మానం చేయడం జరిగింది. డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి సేవలను భావి తరాలకు స్ఫూర్తి కలగాలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర సాధకుడు ముఖ్యమంత్రి మాన్యశ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంకల్పంతో 125 అడుగుల ఎత్తైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నందు హుస్సేన్ సాగర్ తీరంలో విగ్రహావిష్కరణ చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరియు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు కొప్పుల ఈశ్వర్ జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ పక్షాన కృతజ్ఞతలు తెలుపుచూ జిల్లా పరిషత్ తరుపున మంత్రి కొప్పుల ఈశ్వర్ ను ఘనంగా సన్మానించి, జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశము నందు తీర్మానం ప్రవేశపెట్టారు. తెలంగాణా అంబేద్కర్ సీఎం కెసిఆర్ అని జెడ్పీ ఛైర్పర్సన్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కు అంబేద్కర్ మీద గౌరవము చిత్త శుద్ది ఉంటే నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని అన్నారు

## రైతుల ప్రాణాలు పోయే స్థితిలో ఉంటే ప్లీనరి వేడుకలా...?

### సీఎం రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

### ప్రతిపక్షాల మాటలు సూచనలుగా స్వీకరించాలి

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి. విజయలక్ష్మి

**జగిత్యాల ఏఫ్రిల్ 26 (ప్రజామంటలు):** గత మూడు, నాలుగు రోజులుగా అకాల వర్షాలు, వడగళ్ళ వాన భీభాత్స%శీ%తో రైతులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పంటలు కాపాడుకోలేక అల్లాడుతుంటే, పార్టీ ప్లీనరి పేరుతో అధికార బీఆర్ఎస్ పార్టీ సంబరాలు నిర్వహించడం సిగ్గు చేటని జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి విమర్శించారు. జగిత్యాల పట్టణంలోని చల్ గల్ వ్యవసాయ మార్కెట్ యర్డుని బుధవారం సందర్శించి ధాన్యం పరిస్థితి పరిశీలించి, రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.... కదిలిస్తే కన్నీటి గాథలే అన్నట్టుగా రైతుల దుస్థితి ఉంటే, ఆదుకోవాల్సిన



ప్రభుత్వం, అండగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులు పార్టీ సమావేశాలు, ప్లీనరి వేడుకలు, ఆత్మీయ సమావేశాల పేరా సంబరాల్లో మునిగి తెలుతుండడం దురదృష్టకరమన్నారు. గత నెల గంగాధర పర్యటనకు వచ్చిన సీఎం కేసీఆర్ పంట నష్టపోయినా రైతులను ఆదుకుంటామని, ఎకరాకు రూ.10 వేలు నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇచ్చి సుమారు నెల రోజులు గడిచిన పైస ఇవ్వలేదని విమర్శించారు. రైతులు ఓ వైపు తడిసి, వరదలకు కొట్టుకుపోయిన ధాన్యంతో, నేల రాలిన మామిడి పంటతో దిక్కుతోచని స్థితిలో మనోధైర్యం కోల్పోయి ఉంటే రైతుల దయనీయ స్థితి బీఆర్ఎస్ నేతలకు కనిపించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా సంబరాలు పక్కన పెట్టి అకాల వర్షాలతో అల్లాడుతూ సతమాతమవుతున్న అన్నదాతలను ఆదుకోవడానికి చర్యలు చేపట్టడంతో పాటుగా కల్లాల్లోకి వెళ్లి రైతుల కన్నీరు తుడవాలని ఆమే సూచించారు. ప్రతిపక్షాల మాటలను విమర్శలుగా కాకుండా విజ్ఞతతో సలహాలు, సూచనలుగా స్వీకరించాలని విజయలక్ష్మి హితవు పలికారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయడంతో పాటుగా, పంట నష్టపోయినా రైతులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని తక్షణమే అమలు అయ్యేలా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతంగానికి అండగా నిలవాలని ఆమే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్ రావు, నాయకురాలు రజితతో పాటు రైతులు పాల్గొన్నారు.

## రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలి

**జనగామ ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** అకాల వర్షాలు వలన నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలి, నోటికొచ్చిన పంట భూమి పాలైంది. వరి ధాన్యానికి ఎకరాకు 50వేలు, ఉద్యానవన పంటలకు ఒక లక్ష నష్ట పరిహారం ఇవ్వాలని, ఐకెపి పిఎసిఎస్ దాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతుల



ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ డిమాండ్ చేశారు. జనగామ జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజుల నుండి కురుస్తున్న వడగళ్ల వానలు అకాల వర్షాల వలన రైతుల పంటలు తీవ్రంగా నష్టం వాటిల్లిందని ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నాయకులు పర్యటించి అకాల వర్షాలు వలన దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మంగ వీరయ్య, మాచర్ల సారయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రామావత్, మీటింగ్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు నక్క యాకయ్య, పనికరి రాజు, రవీందర్ రెడ్డి, బాల నరసయ్య, రాజవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## ఉస్తాద్ భగత్‌సింగ్ తొలి షెడ్యూల్ పూర్తి

### పూజా కార్యక్రమాలతో ఎడిటింగ్ షురూ

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వచ్చిన 'గబ్బర్ సింగ్' చిత్రం సంచనాలను సృష్టించింది. ఇప్పుడు మళ్లీ ఇదే కాంబినేషన్‌లో 'ఉస్తాద్ భగత్ సింగ్' పేరుతో మరో చిత్రం రెడీ అవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో ఫేమస్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించి ఇటీవల ప్రధాన తారాగణం, ఇతర ముఖ్య నటీనటులపై తెరకెక్కించిన కీలక సన్నివేశాలతో మొదటి షెడ్యూల్ ముగిసింది. ప్రస్తుతం పవన్ కల్యాణ్ మరో దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'ఓజీ' షూటింగ్‌లో పాల్గొంటున్నారు. అయితే 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రానికి సంబంధించి తాజాగా మేకర్స్ ఓ అప్‌డేట్‌ని విడుదల చేశారు. ఈ చిత్ర ఎడిటింగ్ కార్యక్రమాలను మొదలుపెట్టినట్లుగా తెలుపుతూ.. ఎడిటింగ్ రూమ్‌లో జరిగిన పూజా కార్యక్రమాల ఫొటోలను షేర్ చేశారు. ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాకు సంబంధించి ఎనిమిది రోజుల పాటు జరిగిన మొదటి షెడ్యూల్‌లో హరీష్ శంకర్ పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించినట్లుగా తెలుస్తోంది. స్టంట్



డైరెక్టర్ ద్వయం రామ్-లక్ష్మణ్ పర్యవేక్షణలో పవన్ కళ్యాణ్ వెయ్యి మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొనగా హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు తెరకెక్కించారు. మరియు పలువురు పిల్లలతో వినోదభరితమైన సన్నివేశాలు తెరకెక్కించారు. అలాగే రొమాంటిక్ సన్నివేశాలను, భారీగా రూపొందించిన పోలీస్ స్టేషన్ సెట్‌లో మరికొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. హీరోయిన్ శ్రీలీలతో పాటు నర్రా శ్రీను, చమ్మక్ చంద్ర, గిరి, టెంపర్ వంశీ, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి పలువురు నటీనటులు ఈ షెడ్యూల్‌లో పాల్గొన్నారు. మొదటి షెడ్యూల్‌లో చిత్రీకరించిన సన్నివేశాల పట్ల చిత్ర బృందం ఎంతో సంతృప్తిగా ఉంది. రెండో షెడ్యూల్ ప్రారంభం అయ్యే లోపు.. మొదటి షెడ్యూల్‌లో చిత్రీకరించిన సన్నివేశాలన్నింటిని ఎడిటింగ్ చేసి రెడీగా పెట్టుకుంటే.. చిత్రీకరణ అనంతరం ఎడిటింగ్ కోసం ప్రత్యేక సమయం కేటాయించే పని ఉండదని భావించిన మేకర్స్.. ఇలా ఎ÷-లాన్ చేసినట్లుగా తెలుస్తోంది.

## శ్రియ మ్యూజిక్ స్కూల్

శ్రియ లీడ్ రోల్‌లో సంగీతం బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన చిత్రం 'మ్యూజిక్ స్కూల్'. పాపారావు బియ్యాల దర్శకుడు. ప్రకాష్ రాజ్, షర్మాన్ జోషి, సుహాసిని ములాయ్, వినయ్ వర్మ, శ్రీకాంత్ అయ్యంగార్ ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. పదకొండు పాటలతో ఇళయరాజా సంగీతం అందించిన ఈ చిత్రాన్ని మే 12న తెలుగు, తమిళ, హిందీ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. మంగళవారం ట్రైలర్‌ను విజయ్ దేవరకొండ సోషల్ మీడియా ద్వారా విడుదల చేసి ఆల్ ద బెస్ట్ చెప్పాడు. శ్రియా, శర్మన్ మ్యూజిక్ టీచర్స్‌గా కనిపించి ఆకట్టుకున్నారు. పిల్లలపై స్కూల్‌లో టీచర్లు, పేరెంట్స్ పెంచుతున్న ఒత్తిడి నుంచి కాస్త రిలీఫ్ ఇవ్వడం కోసం మ్యూజిక్, డ్యాన్స్ టీచర్లు చేసిన ప్రయత్నం మెప్పిస్తోంది. మ్యూజిక్‌తో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్, కామెడీని కూడా టచ్ చేశారు.



## పోలీసులు నా కొడుకును కొట్టి చంపారు

- లాకప్ డెత్ మృతుడు చిరంజీవి తల్లి లక్ష్మీ రోదన
- గాంధీ మార్చురీ వద్ద ఉద్రిక్తత
- భారీగా పోలీసుల మోహరింపు
- గాంధీ ఎదురుగా మెయిన్ రోడ్డుపై రాస్తారోకో

**సికింద్రాబాద్ ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** తుకారం గేట్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం సాయంత్రం జరిగిన లాకప్ డెత్ ఘటన పై మృతుడు ఆమూరి చిరంజీవి కుటుంబసభ్యుల ఆందోళనలతో గాంధీ ఆసుపత్రి బుధవారం రోజంతా అట్టుడికింది. ఓ కేసులో విచారణ నిమిత్తం ఎల్బీనగర్ లోని భూపేష్ నగర్ కు చెందిన చిరంజీవి (30) ఇంటికి మంగళవారం సాయంత్రం వెళ్ళిన పోలీసులు ఎంక్వైరీ కోసమంటూ చిరంజీవిని దగ్గరలోని స్టేషన్ కు తీసుకెళ్తున్నామని ఇంటిలోని ఫ్యామిలీ మెంబర్స్ కు చెప్పి తీసుకువెళ్ళారు. అయితే చిరంజీవి రాత్రి అయినప్పటికీ ఎంతకూ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన భార్య, తల్లి చిరంజీవికి ఫోన్ చేస్తే స్విఛ్ఛాఫ్ రాగా, ఎల్బీనగర్, మీర్ పేట పోలీస్ స్టేషన్ లకు వెళ్ళి విచారించగా, చిరంజీవిని తాము తీసుకురాలేదన్నరని కుటుంబసభ్యులు తెలిపారు.



చివరికి అర్ధరాత్రి 12 గంటల సమయంలో పోలీసులు తమ ఇంటికి వచ్చి చిరంజీవి చనిపోయాడని చెప్పారని తల్లి లక్ష్మీ రోదిస్తూ చెప్పింది. చికిత్సకై చిరంజీవిని గాంధీ ఆసుపత్రికి తీసుకురాగా, అప్పటికే చనిపోయాడని డాక్టర్లు తేల్చారు. దాంతో చిరంజీవి డెడ్ బాడీని మార్చురీలో భద్రపరిచిన పోలీసులు గాంధీలో బందోబస్తు పెంచారు. బుధవారం ఉదయం గాంధీ మార్చురీ వద్దకు చేరుకున్న చిరంజీవి ఫ్యామిలీ మెంబర్స్ ఆందోళన చేశారు. పోలీసులు ఎంత నచ్చచెప్పిన కుటుంబసభ్యులు వినలేదు. చిరంజీవి ఆరోగ్యంగా ఉన్నాడని, తల, ఛాతీపై గాయాలు ఉన్నట్లు తెలిసిందని వారు పేర్కొన్నారు. ఇంటినుంచి పోలీసులతో ఆరోగ్యంగా వెళ్ళిన చిరంజీవి కొద్ది గంటల వ్యవధిలోనే ఎలా చనిపోయాడని భార్య మంజుల ప్రశ్నించింది. ఇప్పుడు భర్తను కోల్పోయిన తాను, తన ముగ్గురు పిల్లలు బతకడం ఎలా అని కన్నీరుమున్నీరయింది. తమ చిరంజీవిని అన్యాయంగా పోలీసులు పొట్టన బెట్టుకున్నారని, అసలు తమ బిడ్డను చంపడానికి, కొట్టడానికి పోలీసులకు అధికారం ఎవరు ఇచ్చారని తల్లి లక్ష్మీ విలపిస్తూ ప్రశ్నించింది.



ఎవరైన తప్పిదం, నేరం చేస్తే కోర్టుకు రిమాండ్ చేయాలి తప్ప కొట్టి, చంపడం ఏమిటని బంధువులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. మార్చురీ లోనికి పంపించాలని పోలీసులతో ఘర్షణకు దిగారు. మార్చురీ నుంచి వీరి గుంపును పోలీసులు చెదరగొట్టగా, వీరు గాంధీ ఆసుపత్రి ఎదురుగా ముషీరాబాద్ మెయిన్ రోడ్డు పైన బైఠాయించి, రాస్తారోకో చేశారు. దాంతో సికింద్రాబాద్%--%ముషీరాబాద్ మార్గంలో వాహనాల రాకపోలకు ఇబ్బందిగా మారింది. భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దాదాపు గంట సేపు రాస్తారోకో తర్వాత ఆందోళన కారులు తిరిగి గాంధీ మార్చురీ వద్దకు చేరుకున్నారు. పోలీసులు మీడియాను గాంధీలోనికి అనుమతించలేదు. తమకు న్యాయం జరిగే వరకు డెడ్ బాడికి పోస్టుమార్టం నిర్వహించేది లేదని, బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే పోలీసు అధికారులు నష్టపరిహారం ఇవ్వడానికి బేరసారాలకు సిద్దం కాగా అందుకు బాధిత కుటుంబసభ్యులు ఒప్పుకోలేదు. తమకు డబ్బులు అవసరం లేదని, చిరంజీవిని చంపిన వారికి శిక్ష పడాలని డిమాండ్ చేశారు. ఈమేరకు వారు పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడానికి నిర్ణయించారు. చిరంజీవి పోస్టుమార్టం ఇక గురువారం జరిగే అవకాశం ఉంది.

## వడగండ్ల వానతో రైతులు నష్టపోయి ఏడుస్తూ ఉంటే బిఆర్ఎస్ నాయకులు ప్లీనరీ అని డాన్సులు చేస్తున్నారు

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.భోగ శ్రావణి

**జగిత్యాల ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలో కిష్టంపెట్, కుమ్మరి పల్లి, కొత్తపేట్ గ్రామాల్లో వర్షం వల్ల నష్టపోయిన నువ్వుల పంట, మక్కచేలు, మామిడి తోటలు, వరి పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులతో మాట్లాడినబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.భోగ.శ్రావణి, బీజేపీ బీర్పూర్ మండల ఇంచార్జి పడాల తిరుపతి. అనంతరం డా. భోగ శ్రావణి మీడియాతో మాట్లాడుతూ.... రైతుల మీద ప్రకృతి కన్నెర్ర చేసింది. మార్చిలో వడగళ్ల వానలు పడి పంట నష్టపోయిన రోజు రైతాంగాన్ని ఆదుకోమని డిమాండ్ చేస్తే.. సీఎం కెసిఆర్ హెలికాప్టర్ లో తిరిగి నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు సైతం ఎకరానికి పదివేలు సహాయం అందిస్తామని చెప్పారు. కానీ ఈ రోజువరకు ఒక్క రూపాయి సాయం అందించలేదు. జగిత్యాలలో ఇద్దరు పెద్ద నాయకులు కేవలం మైనారిటీ ఓట్లు కోసం ఫొటాఫోటిగా ప్రెస్స్ మీట్ లు పెట్టారు కానీ మన ఎంపీ అరవింద్ రైతులను ఆదుకోవాలని కలెక్టర్ ద్వార ప్రభుత్వం కి లేఖ రాశారు. మొన్న వర్షం వడగండ్ల వాన తాకిడికి తట్టుకొని మిగిలిన పంట ఈ సారి పూర్తిగా పోయింది. మామిడి కాయ రాలిపోయింది, మిర్చి, మక్క, వరి, నువులపంట అన్నీ కొట్టుకుపోయాయి. కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు వచ్చి నష్టపోయిన పంట వివరాలు రాసుకొని ప్రభుత్వం కి నివేదిక వెంటనే ఇవ్వాలి. చేతికి వచ్చిన పంట నోటికి అందకుండా పోయింది. ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నం. పంజాబ్, మహారాష్ట్ర రైతులను కాదు నీకు ఓట్లు వేసి గెలిపించిన వారి బ్రతుకులు ఆగం అవుతున్నాయి. వారిని ఆదుకోండి లేకపోతే వారి ఉసురు తగులుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ భీమా అమలు చేసి ఉంటే రైతులకు ఆసరాగా ఉండేది. నష్టపోయిన మామిడి తోటలకు ఎకరానికి లక్ష రూపాయలు, మక్కలకు ఏకరానికి 40 వేలు, వరికి 30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నం. వరికోతలు పూర్తి అవుతున్నాయి, అయినా ఐకేపీ సెంటర్స్ ప్రారంభం కాలేదు. సాధారణంగా రెండు నెలల ముందే సమీక్షలు చేసి కాంటాలు, గన్నీ బస్తాలు, తార్పాల్, ట్రాన్స్పోర్ట్ అన్నీ ఏర్పాటు చేసి కొనుగోళ్లు చేసేవారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక విపత్కర పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకుంటాం. రైతుకి అండగా ఉంటాం. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఉడుత రాంసురేష్, మాజీ ఎంపిటిసి



ఉడుత రవీందర్ ఆడెపు సురేష్, ఆవుల రాజశేఖర్, వేములవాడ మహేష్, గాజెంగి విష్ణువర్ధన్, పూదరి శ్రీనివాస్, పొట్టవత్తిని గంగాధర్, మంగళారపు వేణు, బొంతల ఆదిరెడ్డి, రమేష్, జనార్ధన్, రమేష్, మాజీ గ్రామ అధ్యక్షులు పాలడుగు రవీందర్, కొడిమ్యాల శేఖర్, కోడిమ్యల రాజశేఖర్, అనిల్, రాజేందర్, రమేష్, సంతు, రవి, నాగరాజు, నరేష్, భీమయ్య, గుగ్గిల్ల రవీందర్, రాధాకృష్ణ, శేఖర్, గంగాధర్, కిషన్, నాగరాజ్, శ్రీను, వెంకటి, రామస్వామి, కమ్మరి శీను, గంగారెడ్డి, నరేష్, దరి, గంగన్న, తిరుపతి, రాజేశం మరియు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## సినీ ఇండస్ట్రీలో నెపోటిజం ఉత్తిదే

### ఏజెంట్ విలన్ డినో మోరియా

అక్కినేని అఖిల్ హీరోగా స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి తెరకెక్కించిన 'ఏజెంట్' చిత్రంలో బాలీవుడ్ నటుడు డినో మోరియా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. భారీ అంచనాల నడుమ ఈ చిత్రం ఏప్రిల్ 28న ప్రేక్షకుల ముందుకి రాబోతుంది. అయితే బాలీవుడ్ ఇండస్ట్రీపై డినో మోరియా సంచలన కామెంట్స్ చేయడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఏజెంట్ స్టోరీ వినగానే తెలుగులో ఎంట్రీకి ఇదే బెస్ట్ స్క్రిప్ట్ అనిపించిందని తెలిపాడు. ముగ్గురు ఏజెంట్స్ మధ్య క్యాట్ అండ్ మౌస్ చేజ్ ఇదని,ఇందులో 'గాడ్' అనే ఏజెంట్‌గా నటించానని, తనకు జరిగిన ద్రోహం కారణంగా వ్యవస్థపై పగ తీర్చుకునే నెగెటివ్ రోల్ అని తెలిపాడు. ఇక తెలుగు ఆడియన్స్ తమ స్టార్స్ కోసం ప్రాణమిస్తారన్న డినో మోరియా .. ఏ హీరో ఫ్యాన్స్ అయిన మిగతా హీరోలా సినిమాలని ఇష్టపడతారు, ప్రేమిస్తారని చెప్పాడు. కానీ.. బాలీవుడ్‌లో ఇది అంతగా కనిపించదని అన్నాడు. నెపోటిజం కూడా మాట్లాడిన డినో మోరియా.. తనది బెంగళూరు అని, బాలీవుడ్‌లోకి ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ముంబై వెళ్లి వరుస అవకాశాలు సంపాదించుకున్నానని తెలిపాడు. ఇప్పుడు నటుడిగా మంచి స్థాయిలో ఉన్నానని, అందుకే సినిమా ఇండస్ట్రీలో నెపోటిజం ఉందంటే తాను అస్సలు నమ్మనన్నాడు. ఇక హీరో అఖిల్ గురించి కూడా డినో మోరియా మాట్లాడారు. హీరో రామ్ చరణ్ తనకు స్నేహితుడని చెప్పిన డినో మోరియా.. అతడి ద్వారా ఓసారి అఖిల్ ను కలిశానని తెలిపాడు. అప్పటికి చాలా చిన్న కుర్రాడిలా కనిపించిన అఖిల్... ఏజెంట్ షూటింగ్ లో అఖిల్ ను చూసి షాక్ అయ్యానని తెలిపారు. అప్పట్లో తాను చూసిన అఖిల్, ఇప్పుడు తాను చూస్తున్న అఖిల్ ఒకటేనా అని ఆశ్చర్యం కలిగిందని తెలిపాడు.




## అవకాశం వస్తే ఎన్టీఆర్‌తో సినిమా చేస్తా

### హాలీవుడ్ డైరెక్టర్ జేమ్స్ గన్ వెల్లడి

'ఆర్ఆర్ఆర్' సినిమా ఇటీవల ఆస్కార్ అవార్డు కూడా అందుకుంది. అయినా కూడా ఇంకా 'ఆర్ఆర్ఆర్' సినిమా, అందులో ప్రధాన పాత్రలలో నటించిన ఎన్టీఆర్ , రామ్ చరణ్‌ల గురించి ఏదో రకంగా వార్తలు వైరల్ అవుతూనే ఉన్నాయి. ఇప్పటికే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో పని చేయాలని హాలీవుడ్ దర్శకులు కొందరు ఉత్సహాన్ని ప్రదర్శిస్తే.. ఇప్పుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో అవకాశం వస్తే సినిమా చేయడానికి రెడీ అంటూ ఓ హాలీవుడ్ దర్శకుడు ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. ఆ హాలీవుడ్ దర్శకుడు ఎవరని అనుకుంటున్నారా? 'గార్డియన్స్ ఆఫ్ గెలాక్సీ' చిత్రాల దర్శకుడు జేమ్స్ గన్ ఇటీవల జరిగిన ఆస్కార్ అవార్డుల ఫంక్షన్ నిమిత్తం



అమెరికాలో సందడి చేసిన యంగ్ టైగర్ ఎన్టీఆర్.. అవకాశం వస్తే హాలీవుడ్ చిత్రాలలో చేయడానికి సిద్ధం అని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా ఓ హాలీవుడ్ దర్శకుడు.. తన నటనకు ఫిదా అయ్యానని చెప్పడమే కాకుండా, అవకాశం వస్తే తప్పకుండా అతనితో సినిమా చేస్తానని ప్రకటించారు. నిజంగా ఇది తెలుగు చలనచిత్ర పరిశ్రమకు దక్కిన మరో గౌరవంగా అంతా భావిస్తున్నారు. ఎందుకంటే.. జేమ్స్ గన్ అంటే సాదారణమైన దర్శకుడు కాదు. తాజాకు ఆయనకు మీరు రూపొందిస్తున్న 'గార్డియన్స్ ఆఫ్ గెలాక్సీ' యూనివర్స్‌లోకి ఇండియన్ నటులులో ఎవరినైనా తీసుకోవాల్సి వస్తే.. అనే ప్రశ్న ఎదురైంది.ఈ ప్రశ్నకు 'గార్డియన్స్ ఆఫ్ గెలాక్సీ' దర్శకుడు సమాధానమిస్తూ.. 'ఆర్ఆర్ఆర్'లో జూనియర్ ఎన్టీఆర్ నటన నాకు బాగా నచ్చింది. అందులో క్రూర మృగాలతో ఎన్టీఆర్ ఓ వ్యాన్‌లో నుంచి ఎంటరయ్యే సీన్ అంటే నాకు చాలా ఇష్టం. అవకాశం వస్తే మాత్రం అతనితో పనిచేయాలని ఉందంటూ చెప్పుకొచ్చారు. దీంతో నందమూరి అభిమానుల ఆనందానికి అవధులు లేవంటే నమ్మాలి. ప్రస్తుతం ఎన్టీఆర్ గురించి జేమ్స్ గన్ చెబుతున్న మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. యంగ్ టైగర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆయన కొరటాల శివ దర్శకత్వంలో 'ఔ÷ఖీ30' అనే పాన్ ఇండియా సినిమా చేస్తున్నారు. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా, అలాగే డైరెక్ట్ హిందీ చిత్రం 'వార్ 2'లో ఎన్టీఆర్ నటించనున్నారు. అన్నీ బాగుంటే.. ఈ సినిమా తర్వాత ఎన్టీఆర్.. పాన్ వరల్డ్ రేంజ్‌లో డైరెక్ట్ హాలీవుడ్ చిత్రం చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరమే లేదు.



## విరూపాక్షతో సంయుక్తకు పెరిగిన ఛాన్స్

పవన్ కళ్యాణ్ హీరోగా రూపొందిన భీమ్లా నాయక్ సినిమాలో రానా భార్య పాత్రలో సంయుక్త మీనన్ చిత్ర పాత్రలో నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో టాలీవుడ్ లో సక్సెస్ తో సంయుక్త అడుగు పెట్టింది. అప్పటి నుండి సంయుక్తకు వరుసగా విజయాలు దక్కుతూనే ఉన్నాయి. భీమ్లా నాయక్ సినిమా తర్వాత నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన బింబిసార సినిమా లో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమా అవకాశం వచ్చిన కొన్ని రోజుల్లోనే విరూపాక్ష చిత్రం లో నటించే అవకాశం వచ్చిందట. అయితే బింబిసార సినిమా విడుదల అయ్యి సక్సెస్‌ను దక్కించుకుని.. మరో సినిమా సార్ తో కూడా సంయుక్త ప్రేక్షకుల ముందుకు వచ్చి సక్సెస్‌ను దక్కించుకుంది. కాస్త ఆలస్యంగా విరూపాక్ష చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. తాజాగా సాయి ధరమ్ తేజ్ తో కలిసి నటించిన విరూపాక్ష చిత్రం తో కూడా సంయుక్త మీనన్ విజయాన్ని సొంతం చేసుకోవడంతో అంతా కూడా ఈ అమ్మడిని లక్కీ బ్యూటీ అని.. గో÷-డలెన్ లెగ్ అంటూ పిలుస్తున్నారు. సినిమాలతో యమ బిజీగా ఉన్న ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా ఇలాంటి ఫోటోలతో సందడి చేస్తూనే ఉంది. హీరోయిన్ గా ఇప్పటి వరకు స్కిన్ షో ఎక్కువ చేయని సంయుక్త మీనన్ సోషల్ మీడియా లో మాత్రం రెగ్యులర్ గా ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ వస్తుంది. తాజాగా ఇలా నడుము నాభి అందాలను చూపిస్తూ చూపు తిప్పుకోనివ్వని ఫోటోలను సంయుక్త మీనన్ షేర్ చేసింది.ఈ స్థాయిలో అందంగా ఉండటంతో పాటు లక్ కలిసి వస్తే త్వరలోనే టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా.. మోస్ట్ క్రేజీ హీరోయిన్ గా నిలిచే అవకాశాలు ఉన్నాయంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విరూపాక్ష చిత్రం సక్సెస్ తర్వాత సంయుక్త మీనన్ తన రెమ్యూనరేషన్ ను అమాంతం పెంచేసిందట. అయినా కూడా ఈ అమ్మడి చేతిలో దాదాపు అరడజను సినిమాలు ఉన్నాయంటూ వార్తలు వస్తున్నాయి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com